మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 6 జూలై 2025 || సంపుటి: 9 || సంచిక: 189 || పేజీలు:12 || వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

10 మంది పక్కింటోళ్లు పర్మిషనిస్తేనే..

శునకాలు పెంచుకోవడానికి నిబంధనలు పెట్టిన సూరత్ 2

వరి నాట్లేసిన సీఎం

హుడ్కియా బాల్‌లో భాగంగా భూమి, నీరు, మేఘాలకు పూజలు 2

ఆ దేశ ప్రధాని బీహార్ ముద్దుబిడ్డే

సరయూ నది జలాలు, రామమందిర ప్రతిమను ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లాకు అందజేసిన మోడీ

మౌలిక సౌకర్యాలు, ఔషధ రంగాల్లో ఇరు దేశాల మధ్య ఆరు ఒప్పందాలు

సోహారీ ఆకులో భోజనం వడ్డన

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, జూలై 5: అయోధ్యలోని సరయూ నది జలాలు, రామమందిరం ప్రతిమ, మహాకుంభ మేళా జలాలను ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా పర్సాద్-బిసెస్రుకు మోదీ అందజేశారు. ఆ దేశంలో పర్యటిస్తున్న మోడీ భారత సంతతి ప్రజలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఆ దేశానికి బీహార్ రాష్ట్రంతో ఉన్న సంబంధాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధాని కమ్లా పర్సాద్-బిసెసర్ పూర్వీకులు ఆ రాష్ట్రం నుంచే వచ్చారని గుర్తుచేశారు. భారతీయులు ఆమెను బీహార్ ముద్దుబిడ్డగా పరిగణిస్తుంటారని చెప్పారు. ఆ రాష్ట్ర వారసత్వం భారత్ కే కాకుండా యావత్ ప్రపంచానికి గర్వకారణమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అత్యంత గౌరవనీయ, దార్శనిక నాయకుల్లో మోడీ ఒకరంటూ కమ్లా పర్సాద్-బిసెసర్ భారత ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టిన్ కర్లా కంగలూ పూర్వీకులు తమిళనాడుకు చెందినవారే. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా మౌలిక, ఔషధ సహా వివిధ రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ట్రినిడాడ్ అండ్ టొబాగో-భారత్ ప్రధానులు ఆరు

...మిగతా 2లో

పిల్లలు, మహిళల రక్షణకు మా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత

బాల బాధితులకు చట్టపరమైన రక్షణలపై పోలీసు శాఖ దృష్టి సారించాలె

న్యాయమంటే కేవలం శిక్షించడమే కాదు.. బాధితుల జీవితానికి భరోసానివ్వడం కూడా..

'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూలై 05, (మనం బ్యూరో): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో స్టేట్ లెవల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్ర స్థాయి సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహించిన తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. లైంగిక వేధింపుల నుంచి పిల్లలు, మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందనీ, బాలికల రక్షణ

...మిగతా 2లో

10 గంటలు పని చేయించుకోవచ్చు

వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితి పెంపు

అరగంట విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించొద్దని ఆదేశం

హైదరాబాద్, జూలై 05, (మనం బ్యూరో): వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల

...మిగతా 2లో

ఐదేండ్లలో మహిళలకు రూ.లక్ష కోట్లు ఇస్తం

- స్త్రీ సాధికారత కోసం ప్రత్యేకించి పని చేస్తున్నం
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఆర్టీసీలో అద్దె బస్సులు పెట్టిన మహిళా సంఘాలకు తొలి నెల అద్దె రూ.1.49 కోట్ల చెక్ అందజేత

హైదరాబాద్, జూలై 05, (మనం బ్యూరో): ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. శనివారం ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు ఆయా సంఘాలకు మంత్రి భట్టితో పాటు పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా

...మిగతా 2లో

600 రోజుల్లో 6 హామీలు కూడా అమలు చేయలేదు

కాంగ్రెస్ హామీల వైఫల్యంపై ప్రజాక్షేత్రంలో నిలదీస్తం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్‌రావు

2

కేసీఆర్ డిశ్చార్జ్

పూర్తిగా కోలుకున్న మాజీ సీఎం

హైదరాబాద్, మనం ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. మూడు రోజుల క్రితం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, శనివారం నాడు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని

...మిగతా 2లో

పాశమైలారం ఫైర్ యాక్సిడెంట్..

మరో 3 మృతదేహాల గుర్తింపు

40కి చేరిన మృతుల సంఖ్య

సంగారెడ్డి, జూలై 5: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో మరో 3 మృతదేహాలను గుర్తించారు. ఇద్దరు బీహార్, ఒకరిని ఒడిశా కార్మికులుగా ఐడెంటిఫై చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు 36 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ముగ్గురితో కలిపి 39 మృత దేహాలను గుర్తించినట్లైంది.

...మిగతా 2లో

నకిలీ హెల్మెట్లపై కేంద్రం ఉక్కుపాదం

నాణ్యతలేని శిరస్త్రాణాల తయారీ, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు

బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్లనే వాడాలని వినియోగదారులకు విజ్ఞప్తి

హైదరాబాద్, మనం ప్రతినిధి: ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుం డా తయారవుతున్న, అమ్ముడవుతున్న హెల్మెట్లపై ఉక్కుపాదం మోపింది. అటువంటి హెల్మెట్లను తయారుచేసే సంస్థలు, విక్రయించే రిటైలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఐఎస్ఐ మార్క్ ఉన్న, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫికేషన్ పొందిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని ప్రజలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. దేశంలో 21 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, రైడర్ల భద్రత అత్యంత ముఖ్యమని ప్రభుత్వం పేర్కొంది. మోటారు వాహనాల చట్టం-1988 ప్రకారం హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గుర్తుచేసింది. రోడ్ల పక్కన అమ్మే నాణ్యత లేని హెల్మెట్ల వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. నాణ్యమైన హెల్మెట్ల వాడకం ద్వారా తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాలు తగ్గుతున్నప్పటికీ, ఈ విషయంలో ఇంకా

...మిగతా 2లో

వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు ఆమోదం

తన కలల బిల్లును చట్టంగా మారుస్తూ ట్రంప్ సిగ్నేచర్

సెనెట్లో సుదీర్ఘ చర్చ అనంతరం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ టై బ్రేకర్ ఓటుతో గట్టెక్కిన బిల్లు

న్యూయార్క్, జూలై 5: అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'పై అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. రిపబ్లికన్ సభ్యులు, అధికారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ బిలుకు తన సంతకంతో చట్టరూపం కల్పించారు. పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణల కోసం ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుపై ఇటీవల సెనెట్లో సుదీర్ఘ చర్చ సాగింది. ముగ్గురు రిపబ్లికన్లు వ్యతిరేకంగా ఓటు వేసినప్పటికీ 51-50 తేడాతో అక్కడ ఆమోదం లభించింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ టై బ్రేకర్గా మారి బిల్లును గట్టెక్కించారు. అనంతరం ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ అనంతరం జరిగిన ఓటింగ్లో బిల్లుకు అనుకూలంగా 218, వ్యతిరేకంగా 214 ఓట్లు వచ్చాయి. ప్రతినిధుల సభలో

...మిగతా 2లో



600 రోజుల్లో 6 హామీలు కూడా అమలు చేయలేదు

హైదరాబాద్, జూలై 05, (మనం బ్యూరో): ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 600 రోజుల్లో 6 హామీలు కూడా అమలు చేయలేదని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా రాంచందర్‌రావు శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు ఆ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసి తీరతామని చెప్పి దాదాపు 20 నెలలైనా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. 6 గ్యారంటీల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసినట్టు ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీని గెలిపించడమే తన ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారానికి ముందు రాంచందర్‌రావు పాతబస్తీలోని భాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయల్దేరి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు పార్టీ నేతలు, శ్రేణులు భారీగా స్వాగతం పలికారు.

పిల్లలు, మహిళల రక్షణకు మా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

కోసం తెలంగాణ ప్రభుత్వం భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కేంద్రానికి అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయనీ, ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యమన్నారు. పోక్సో చట్టం, జువైనల్ చట్టాలు ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయనీ, అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలనీ, పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలలో అన్ని ప్రక్రియల ద్వారా పిలల్లకు న్యాయం దక్కాలని రక్షణ కల్పించాలని అభిప్రాయపడ్డారు. న్యాయమంటే కేవలం శిక్షించడం కాదు...బాధితుల జీవితానికి భరోసానివ్వాలి. న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వాములందరూ ఇలాంటి విషయాల్లో కలసికట్టుగా ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వరి నాట్లేసిన సీఎం

- హుడ్కియా బాల్ లో భాగంగా భూమి, నీరు, మేఘాలకు పూజలు

డెహ్రాడూన్, జూలై 5: తన నారుమడిలోకి దిగి, పొలాన్ని చదును చేసి, వరినాట్లు వేశారు ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి. ఉత్తరాఖండ్ నాగ్లా తరై గ్రామంలోని తన పంట పొలంలో దిగి, కూలీలతో కలిసి కొద్దిసేపు పని చేశారు. దీనికి సంబంధించిన చిత్రాలను సీఎం తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. 'వ్యవసాయ క్షేత్రంలో పనిచేయడం ద్వారా రైతుల కృషి, త్యాగం, అంకితభావాన్ని స్వయంగా తెలుసుకున్నాను. మరోసారి పాత రోజులు గుర్తుకువచ్చాయి. ఈ రైతులు.. మన ఆర్థికవ్యవస్థకు వెన్నెముక మాత్రమే కాదు.. భావితరాలకు మన సంస్కృతిని అందించే వారధులు' అని రాసుకొచ్చారు. హుడ్కియా బాల్ అనే సంప్రదాయాన్ని పాటిస్తూ.. అందులోభాగంగా భూమి, నీరు, మేఘాలకు పూజలు చేశారు.

నకిలీ హెల్మెట్లపై కేంద్రం ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

చాలా చేయాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. హెల్మెట్ల నాణ్యతను నిర్ధారించేందుకు 2021లోనే కేంద్రం ఒక క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం, బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఐఎస్ఐ మార్క్ హెల్మెట్లను మాత్రమే విక్రయించాలి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 176 సంస్థలకు మాత్రమే నాణ్యమైన హెల్మెట్లు తయారు చేయడానికి బీఐఎస్ లైసెన్సులు ఉన్నాయి. నిబంధనల అమలును పర్యవేక్షించడానికి బీఐఎస్ అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 500కు పైగా హెల్మెట్ నమూనాలను పరీక్షించగా, బీఐఎస్ మార్క్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై 30కి పైగా సోదాలు నిర్వహించి, హెల్మెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక్క ఢిల్లీలోనే లైసెన్సులు రద్దయిన 9 సంస్థల నుంచి 2,500కు పైగా నాణ్యత లేని హెల్మెట్లను అధికారులు సీజ్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగానికి కేంద్రం ఇప్పటికే లేఖలు రాసింది.

ఆ దేశ ప్రధాని బీహార్ ముద్దుబిడ్డే

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. శుక్రవారం ట్రినిడాడ్ అండ్ టొబాగ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోడీ శుక్రవారం అర్జెంటీనాకు బయలు దేరు.

సోహారీ ఆకులో భోజనం..

ఈ సందర్భంగా కమ్లా ఇచ్చిన విందులో మోడీకి సంప్రదాయ రీతిలో సోహారీ ఆకుపై భోజనం వడ్డించారు. ఆ ఫొటోను మోడీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోహారీ ఆకు దాదాపు అరిటాకులాంటిదే. భారతీయ మూలాలున్న ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రజలు పండగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో ఈ ఆకుపైనే భోజనం చేస్తుంటారని ఆ పోస్టులో మోడీ పేర్కొన్నారు.

ఐదేండ్లలో మహిళలకు రూ.లక్ష కోట్లు ఇస్తం

(మొదటి పేజీ తరువాయి)

భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ఈనెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలనీ, మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ది గురించి చర్చించాలని పేర్కొన్నారు. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయనీ, వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన ఉందనీ తెలిపారు. దీంతో హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను మహిళా సంఘాలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

10 మంది పక్కింటోళ్లు పర్మిషనిస్తేనే..

- శునకాలు పెంచుకోవడానికి సరికొత్త నిబంధన పెట్టిన సూరత్ మున్సిపల్ కార్పొరేషన్

సూరత్, జూలై 5: సూరత్ నగర పరిధిలో నివాసముంటున్న గృహస్తులు శునకాన్ని పెంచుకోవాలంటే కనీసం 10 మంది పొరుగు వారి నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' తేవాల్సి ఉంటుందని మున్సిపల్ కార్పొరేషన్ షరతు విధించింది. అదే విధంగా అపార్ట్‌మెంట్లలో శునకాన్ని పెంచుకోవాలంటే ఆ భవనం సంక్షేమ సంఘం ఛైర్ పర్సన్, కార్యదర్శుల అనుమతి తప్పని సరి అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. మే నెలలో కుక్క దాడిలో ఓ చిన్నారి మృతి చెందడంతో ఈ నిబంధన విధించాల్సి వచ్చిందని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రకటించారు.

'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లును ఇద్దరు రిపబ్లికన్లు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రజలెప్పుడూ ఇంత సంతోషంగా ఉన్నట్లు గతంలో తానెప్పుడూ చూడలేదన్నారు. ఈ చట్టంతో అందరికీ లబ్ధి జరుగుతుందన్నారు. సాయుధ బలగాల నుంచి మొదలు రోజువారీ కార్మికుల వరకు కొత్త చట్టం మద్దతుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్‌కు, సెనెట్ మెజారిటీ లీడర్ జాన్ థునెకు ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు. అమెరికా చరిత్రలోనే తమ ప్రభుత్వం అతిపెద్ద పన్నుకోత, వ్యయకోత, సరిహద్దు భద్రతలో అతిపెద్ద పెట్టుబడి సాధించిందని పేర్కొన్నారు. ఉత్సవంలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ట్రంప్ మద్దతుదారులు, మిత్రపక్షాలు, మిలిటరీ కుటుంబాలు, వైట్హౌస్ సిబ్బంది తరలివచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల ఇరాన్ అణుకేంద్రాలపై దాడి చేసిన అమెరికా స్టెల్త్ బాంబర్లు, ఫైటర్ జెట్లు గగనతలంలో చక్కర్లు కొట్టాయి. ప్రభుత్వ వ్యయాన్ని తీవ్రంగా తగ్గించడం, వలస చట్టాలను అమలు చేయడానికి కావాల్సిన కఠినమైన కొత్త విధానాలకు నిధులు సమకూర్చడం, పలు పన్ను కోతలను శాశ్వతం చేయడం వంటివి ఈ చట్టంలో ఉన్నాయి. అయితే లక్షలాది మంది అమెరికన్లు ఈ చట్టంతో ఆరోగ్య బీమా కోల్పోతారని విశ్లేషకులు భావిస్తున్నారు.

10 గంటలు పని చేయించుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతినిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వులలో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలనీ, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

కేసీఆర్ డిశ్చార్జ్

(మొదటి పేజీ తరువాయి)

తన నివాసానికి చేరుకున్నారు. ఈ నెల 3న జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని తెలిసింది. కేసీఆర్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయనను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించడంతో ఇంటికి పంపించామని అసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఇంటికి వచ్చిన కేసీఆర్‌ను పలువురు బీఆర్ఎస్ నేతలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఓటరు జాబితా నుంచి చెన్నమనేని రమేష్ పేరు తొలగింపు

- భారత పౌరుడు కాదన్న హైకోర్టు తీర్పుతో ఈ చర్యలు

హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు బీఆర్ఎస్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన చెన్నమనేని రమేష్ తన ఓటు హక్కును కోల్పోయారు. ఆయన భారత పౌరుడు కాదని ఇటీవల హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో అధికారులు ఆయన పేరును వేములవాడ ఓటరు జాబితా నుంచి తొలగించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు చెన్నమనేని రమేష్ నివాసానికి నోటీసులు అంటించారు. ఆయన పౌరసత్వం చెల్లదని, అందువల్ల ఓటరుగా కొనసాగే అర్హత లేదని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీనిపై చెన్నమనేని వైపు నుంచి సమాధానం రావాల్సి ఉంది. ఓటరు జాబితాలో పేరు తొలగింపుపై గతంలో అధికారులు నోటీసులు జారీ చేశారు. సమాధానం రాకపోవడంతో ఓటరు జాబితా నుంచి ఆయన పేరును తొలగించారు.

చెన్నమనేని పౌరసత్వంపై ప్రస్తుత వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం చేసిన విషయం విదితమే. ఈ పోరాటం ఫలితంగానే హైకోర్టు తీర్పు వెలువడింది. కోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని, ఓటరు జాబితా నుంచి చెన్నమనేని పేరును తొలగించాలని ఆది శ్రీనివాస్ అధికారులను కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఒక రాష్ట్రంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి, పౌరసత్వ వివాదం కారణంగా ఓటు హక్కును కోల్పోవడం బహుశా దేశంలోనే ఇదే తొలిసారి అంటూ రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

మరో 3 మృతదేహాల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

40కి చేరిన మృతుల సంఖ్య..

సిగాచీ పరిశ్రమలో శిథిలాల తొలగింపు ఆరో రోజు కూడా కొనసాగుతోంది. ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది శిథిలాలను తొలగిస్తూ, అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చౌదరి మృతిచెందారు. దీంతో సిగాచీ ఫైర్ యాక్సిడెంట్‌లో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 40కి పెరిగింది.

వీఆర్వో, వీఆర్ఏలకు మరోసారి అర్హత పరీక్ష

రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సమావేశమైన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జూలై 5: ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సమావేశమైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు తెలిపారు. వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశమిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

ఢిల్లీ పాలకులు దిగిరావాలే అందుకే రైల్ రోకో

- బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- రైల్ రోకోకు భీం ఆర్మీ మద్దతు
- ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీభావం ప్రకటించిన నాయకులు

హైదరాబాద్, మనం ప్రతినిధిః ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో నిర్వహిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఈ ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న తలపెట్టిన రైల్ రోకోకు భీం ఆర్మీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. భీం ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆయాజ్ ఆధ్వర్యంలో నాయకులు బంజారాహిల్స్‌లోని నివాసంలో ఎమ్మెల్సీ కవితతో సమావేశమయ్యారు. రైల్ రోకోకు భీం ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మద్దతు ప్రకటించారని తెలిపారు. రైల్ రోకోలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడంతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ఒక్కటే మార్గమన్నారు. రిజర్వేషన్ల పెంపు బిల్లులను రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెంపినా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ప్రయత్నాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రిజర్వేషన్లు కల్పించకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, హన్మంతరావు, సురేశ్ కుమార్, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

విస్తరిస్తున్న కృత్రిమ మేధ

భారతీయులు నైపుణ్యాలను పెంచుకోవాలె

సూచించిన 'ఏఐ ఫర్ ఆల్': బిల్డింగ్ ఆన్ ఏఐ-రెడీ వర్క్ ఫోర్స్ ఇన్ ఆసియా-పసిఫిక్' నివేదిక

హైదరాబాద్, జూలై 5 : కృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కుతూ.. తయారీ, వ్యాపార నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కస్టమర్ సర్వీసెస్ తదితర అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. భారత్ ఈ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని ఓ నివేదిక చాటిచెప్పింది. ప్రపంచంలోనే అతిపెద్ద శ్రామిక శక్తిని కలిగి ఉన్న భారత్ అందుబాటులో ఉన్న ఏఐ నైపుణ్యాలను వారికి వెంటనే అందించాల్సిన అవసరం ఉందని తెలిపింది. గూగుల్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంకు (ఏడీబీ)ల సహకారంతో ఏవీపీఎన్ అనే సంస్థ 'ఏఐ ఫర్ ఆల్: బిల్డింగ్ ఆన్ ఏఐ-రెడీ వర్క్ ఫోర్స్ ఇన్ ఆసియా-పసిఫిక్' పేరిట ఓ నివేదికను రూపొందించింది. కృత్రిమ మేధ రంగంలో భారత్ కు ఉన్న అవకాశాలు, సవాళ్లను ఇందులో పొందుపర్చింది. నివేదిక ప్రకారం.. 2030 నాటికి 'ఆసియా-పసిఫిక్' ప్రాంత జీడీపీకి కృత్రిమ మేధ 3 ట్రిలియన్ డాలర్ల వరకు ఆదాయం ఆర్జించగలదు. యువశక్తి, వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభా కలిగిన భారత్ ఇందులో కీలక పాత్ర పోషించగలదు.

ఏఐ ఆధారిత ఆటోమేషన్లో పురోగతిని లెక్కలోకి తీసుకుంటే.. డేటా ఎంట్రీ, షెడ్యూలింగ్, కస్టమర్ సర్వీస్ వంటి అడ్మినిస్ట్రేటివ్, సపోర్ట్ రంగాల్లోని ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉంది.

సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు సిద్ధమా?

- చర్చపై తెల్చుకునేందుకు సీఎంకు 72 గంటలు సమయమిస్తున్నాం
- ప్లేస్, డేట్, టైం రేవంత్ రెడ్డి డిసైడ్ చేసి చెప్పాలి కేటీఆర్
- రేవంత్‌కు బేసిన్‌లు తెలియదు...
- బెండకాయలు తెలియదు
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- రేవంత్.. చంద్రబాబు కోవర్ట్
- తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు... నిధులు ఢిల్లీకి తరలిపోతున్నయ్?
- నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నయ్?
- తెలంగాణ భవన్‌లో మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్వజం

హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీమంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, మ్హమద్ ఆలీ, శ్రీనివాస్, మాజీ ఎంపీ మాలోత్ కవితతో కలిసి కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ముఖ్యమంత్రికి బేసిన్‌ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ, కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతుబంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 19 వేల రూపాయలు ఎగ్గొట్టి అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు కోవర్ట్ అని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారు. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పారని, ఆయనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. తాము కల్పించిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటూ సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. సీఎం తన సభల్లో బూతులు మాట్లాడుతూ రంకెలు వేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలని అన్నారు. మందబలంతో కాకుండా 10-15 మందితోనే ప్రెస్‌క్లబ్‌కు వస్తామని, మీడియా ముందే అన్ని విషయాలు తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.

రెవిన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

● మంత్రి పొంగులేటికి విన్నపం

రంగారెడ్డి జూలై 5 (మనం న్యూస్)ః కొత్తగా రానున్న గ్రామ పాలన అధికారుల(జీపీవోల) కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో కార్యాలయ స్థలాన్ని , జూనియర్ అసిస్టెంట్ల నుండి నాయబ్ తహసీల్దార్ వరకు అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల విధులను పునఃసమీక్షించి, జాబ్ చార్ట్ రూపొందించి ఇవ్వాలని, జిల్లాలు, జోన్లలో జూనియర్ అసిస్టెంట్ల నుంచి నాయబ్ తహసీల్దార్ వరకు ఉద్యోగుల పరస్పర అంగీకార బదిలీల అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులటి శ్రీనివాస రెడ్డికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి విన్నవించారు.రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు - పరిష్కరించాల్సిన అంశాలపై అభ్యర్థనకు సంబంధించి శనివారం వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ జేఏసీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రెవెన్యూ జేఏసీ బాధ్యులుగా మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా... , 2015 నుంచి మాజీ వీఆర్ఏల వారసుల కారుణ్య నియామకాలు నిలిచిపోయాయి. అర్హత కలిగిన అభ్యర్థులకు వీలైనంత త్వరగా కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో రెవెన్యూ అకాడమీలు ఏర్పాటుచేయాలనీ, అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పునరుద్ధరించేందుకు క్రీడలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రెవెన్యూ ఉద్యోగాల ఖాళీలకు అనుగుణంగా, అర్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్ నుంచి నాయబ్ తహసీల్దార్ క్యాడర్ వరకు పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని మంత్రిని కోరారు. ప్రస్తుత జనాభా, అవసరాలు , రెవెన్యూ శాఖకు అప్పగించిన విధుల ఆధారంగా సీసీఎల్ఏ కార్యాలయం, కలెక్టరేట్లు, డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల స్టాఫ్ ప్యాటెర్న్ను పునః సమీక్షించాలని కోరారు.సర్టిఫికెట్ల జారీ , భూ వివాదాల కారణంగా పని భారం తీవ్రంగా పెరిగినందున ప్రతి మండలానికి 3 స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు సిబ్బందికి ఇస్తున్నట్టుగానే రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు ద్విచక్ర వాహనాలు , ఇంధన చార్జీలు ఇవ్వాలని మంత్రికి సూచించారు. విద్యుత్ చార్జీలు, ఇంటర్నెట్ ఖర్చులు, స్టేషనరీ ఖర్చులు పెరిగినందున ఆఫీస్ నిర్వహణ ఖర్చులను పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు మరియు వీఐపీల పర్యటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయాలకు ప్రోటోకాల్ , కంటింజెన్సీ ఖర్చులను మంజూరు చేయాలని కోరారు. భూభారతి చట్టం-2025ను సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ పాలన అధికారుల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ, రెవెన్యూ , ఇతర చట్టాలలో వస్తున్న మార్పులను ఉద్యోగులు సులభంగా అర్థం చేసుకొని, సమర్థంగా విధులు నిర్వహించేందుకు వారందరికీ క్రమం తప్పకుండా ఓరియంటేషన్ శిక్షణలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుందని ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య పేగు బంధం ఉందని మంత్రి తెలిపారు. ఉద్యోగులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని అని తెలిపారు .కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర విమెన్ ప్రెసిడెంట్ రాధ, తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రాములు, రమేష్ పాక, పూల్ సింగ్ చౌహాన్, టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాతాచౌహాన్, టి జి ఆర్ ఎస్ ఏ, సిసిఎల్ఏ యూనిట్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రటరీ కృష్ణ చైతన్య, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల రామ్ రెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్,టీఆర్ఈఎస్ఎ ప్రధాన కార్యదర్శి గౌతమ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణ కోసం
ప్రతి ఒక్కరి బాధ్యత

● మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్,జూలై 5 (మనం న్యూస్)ః మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, చికెన్ షాపులపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించాలని బాధ్యతలు నిర్వహించని ఎడల వారిపై కఠినమైన జరిమానాలు విధించాలని, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలియజేశారు. వారు మాట్లాడుతూ, కొన్ని హోటల్ పరిశుభ్ర వాతావరణంలో నిర్వాహణ చేస్తుండటం, పాడైపోయిన పదార్థాలను వినియోగించడం, నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం వంటి అంశాలు గుర్తించబడ్డాయి. దీంతో సమాధిత వ్యాపారస్తులకు కఠినంగా హెచ్చరికలు జారీ చేయబడిందని, అలాగే జరిమానాలు విధించడం జరిగిందని, హోటల్, బేకరీ, ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు స్వేచ్ఛతను పాటించడం తప్పనిసరిగా ఉండాలని ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత వస్తువులను మాత్రమే వినియోగించాలని, పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలను నిర్వహించాలని, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడేందుకు రావడం అభినందనీయం

శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

రంగారెడ్డి జూలై 5 (మనం న్యూస్) చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావడం అభినందనీయమని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త లు అన్నారు. శనివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలు అన్నదాతలతో సమానమేనమేనని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం

రాష్ట్ర అధ్యక్షుడు కట్ట రవికుమార్,పబ్బ మల్లేష్ గుప్త,దారా లక్ష్మణ్ గుప్త,కే ఎస్ సంపత్ కుమార్ గుప్త,జయకృష్ణ గుప్త,బడంపేట్ వెంకటేష్ గుప్త,వనమా శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త,ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త,కోటేశ్వర రావు,పృథ్వీ గుప్త,కే వి గుప్త. జయకిశోర్ గుప్త,నటరాజు గుప్త,గాయత్రీ ,లలిత లు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్

కడ్తాల్, జులై 03 (మనం, న్యూస్) : రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, పీసీసీ సభ్యుడు, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో, గీత కార్మికుడు శేషయ్యగౌడ్ పెంచుతున్న ఈత వనాన్ని సీఐ బద్యానాథ్ చౌహాన్ తో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమంతో పాటు, అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని పేర్కొన్నారు. గీత కార్మికులు కల్లు గీసే సమయంలో ప్రమాదాల బారిన పడకూడదనే ఉద్దేశ్యంతో, కాటమయ్య రక్షణ కవచం పేరిట సేఫ్టీ మోకులను అందిస్తోందని గుర్తు చేశారు. గీత వృత్తిని పోత్సహించేందుకు ఈత మొక్కలను పెంచేందుకు ఉచితంగా ఎక్సైజ్ శాఖ ద్వార అందిస్తుందనితెలిపారు. గీత కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న ఈత చెట్లను తమతమ పోలాల్లో, చెరువు కట్టలపై నాటుకోవాలని సూచించారు. అదే విధంగా గీతకార్మికులకు లైసెన్సులు లేని వారు అప్లై చేసుకుంటే గీత కార్మికులకు లైసెన్స్ లు కూడ అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను గీత కార్మికులు, గౌడ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాదారం యాదగిరి గౌడ్, బాలయ్య గౌడ్, నరేష్ గౌడ్,నర్సింహా గౌడ్, శ్రీరాములు గౌడ్ వెంకటేష్ గౌడ్, సత్తయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ఫోన్లు అప్పగింత

● కడ్తాల్ సీఐ గంగాధర్

కడ్తాల్, జులై05(మనం,న్యూస్): నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో కడ్తాల్ పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. కడ్తాల్ మండలంలోని ఆదిత్య, నాగేందర్ ఇటీవల వేర్వేరుచోట్ల తమ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈమేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఎవరికి వారు తమ ఫోన్లు పోయాయని ఫిర్యాదు చేశారు. వేర్వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన ఇద్దరి సెల్ఫోన్లను వెతికి పట్టుకున్నారు. ఈక్రమంలో సీఐ గంగాధర్ బాధితులను శనివారం పోల్సీస్టేషన్కు పిలిపించి ఫోన్లను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్,ఏ ఎస్సై బాల్ రెడ్డి, క్రైమ్ రామకోటి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పేద విద్యార్థులను విద్యకు
దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కడ్తాల్, జులై 03 (మనం, న్యూస్) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం కడ్తాల్ తహసిల్దార్ ముంతాజ్ బేగం కు ఏబివిపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. .ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ లను ,ఫీ రేయంబర్సుమెంట్ విడుదల చెయ్యడం లేదు. పేద ,మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ పైన ఆధార పడి చదువుకుంటున్నారు. వారికి సకాలంలో స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ అందక చదువుకు దూరం అవుతున్నారు. కళాశాలలు ఫీజు కడితేనే పరీక్షలకు అనుమతిస్తున్నాయి. ఫీజులు కట్టలేక విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు.ఫీజు కట్టని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు దానితో వారు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం మేల్కొని వెంటనే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ , ఫీ రీయంబర్సుమెంట్ ను వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు.లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నగర కార్యదర్శి పవన్ నాయకులు రమేష్ ,సందీప్ ,హరీష్ గౌడ్ ,హేమంత్ ,విష్ణు ఉన్నారు .

రామచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

తుర్కయంజాల్,జులై 5(మనం న్యూస్)ః తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ సీనియర్ నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చి గళ్ళ రమేష్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం కలిసి శనివారం హైదరాబాద్ లోని నాంపల్లి లో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నరపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందునా శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించినందుకు, తుర్కయంజాల్ బిజెపి నాయకులు నరపరాజు రామచందర్ రావు కు శాలువా కప్పి సన్మానించారు.

ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రంగారెడ్డి, జూలై 5 (మనం న్యూస్)ః మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ ఎస్ వై ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఫ్యాషన్ డిజైన్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ను మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ఎగ్జిబిషన్లతో వినియోగదారులకు కావలసిన వస్తువులు ఒకే దగ్గర దొరుకుతాయని అన్నారు. సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రపంచం తో పోటీపడాలన్నారు. కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, భూపాల్ రెడ్డి , భుపేష్ గౌడ్, శ్రీను నాయక్ , సునీత , బాలరాజ్ , బీరప్ప , రజాఖ్ , ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

దివ్యాంగులకు
అండగా సబితమ్మ

రంగారెడ్డి, జూలై 5 (మనం న్యూస్)ః మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లేనినగర్ నివాసి దివ్యంగురాలు దేపవత్ మంగమ్మ కి జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్యాటరీ తో నడిచే మూడు చక్రాల వాహనాన్ని అందించి వారికి చేయూత నిలిచిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , భుపేష్ , భూపాల్ రెడ్డి , శ్రీను నాయక్ , సునీత , బాలరాజ్ , బీరప్ప , శివ, బిందు, రజాఖ్ గారు, ప్రభాకర్ రెడ్డి, నిర్మల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సారత్విక సమ్మెను జయప్రదం చేయాలీ

రంగారెడ్డి, జూలై 5(మనం న్యూస్)ః ఈ నెల 9 తేదీ న దేశవ్యాప్త సారత్విక సమ్మెను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి మల్లెపాక వీరయ్య అన్నారు. శనివారం హయత్ నగర్ ప్రాజెక్ట్ అంగన్వాడి సీనియర్ ఇన్చార్జి సిడిపిఓ సుజాత కి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 9 నతారీకు నాడు దేశవ్యాప్త సారత్విక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్ ల జైంట్ ప్లాట్ ఫామ్ ఆ ట్రేడ్ యూనియన్స్ పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు కూడా పాల్గొంటుందని పిలుపునిచ్చారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లను తీసుకొచ్చి వాటి అమలు కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది. ఈ నాలుగు కోడ్ తీసుకురావడం వల్ల కార్మిక సంఘాల ఏర్పాటుకు కష్టతరమవుతుంది. ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోవడం కార్మిక శాఖ నుండి నిర్వీర్యం చేయబడుతుంది దీనితో అంగన్వాడి టీచర్స్ వెల్ పర్స్ మినీ టీచర్స్ సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి లకు మోసం చేస్తుంది 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ ,అంగన్వాడి వర్కర్స్ గంగమ్మ, సుకన్య, నిర్మల పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటితోనే మంచి ఆరోగ్యం సొంతం

● చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్

రంగారెడ్డి, జూలై 5 (మనం న్యూస్)ః స్వచ్ఛమైన నీటినీ తీసుకుంటే ఆరోగ్యం మన సొంతం అవుతుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ లోని రామకృష్ణాపురం పార్కులో పి డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ నేత మంచి నీరు త్రాగుటకు సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచినీటిని తీసుకుంటేనే చాలా రోగాలు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి గడ్డి, అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి,ధనరాజ్ గౌడ్, ఖిల్ల మైసమ్మ చైర్మన్ సురేష్,

ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం తలాటి రమేష్ నేత, గట్ల రవీంద్ర, రాజు నాయక్,పగడాల ఎల్లయ్య జ్ఞానేశ్వర్ యాదవ్, పెదవురా సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తొలి ఏకాదశి విశిష్టత

ఆషాఢ మాసంలోని ఏకాదశిని దేవశయనీ ఏకాదశి అంటారు. తెలుగు ప్రజలు తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్తాడు. ఈ చాతుర్మాస తర్వాత ప్రారంభమవుతుంది. దేవశయని ఏకాదశి నుండి నాలుగు నెలల పాటు విష్ణువు నిద్రించే కాలం ఉంటుంది.భాగవత మహాపురాణం ప్రకారం, విష్ణువు ఈ రోజున నిద్రపోతాడు లేదా లోతైన ధ్యానంలోకి వెళ్లి నాలుగు నెలల తర్వాత ప్రబోధిని ఏకాదశి నాడు మేల్కొంటాడు. ఈ కాలం జన్మాష్టమి, గణేష్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వంటి ముఖ్యమైన హిందూ పండుగలతో నిండి ఉంటుంది. చాలా మంది భక్తులు ఉపవాసాలు పాటిస్తారు. ఆధ్యాత్మికంగా గొప్ప చాతుర్మాసానికి సిద్ధమవుతూ విష్ణువు ఆశీర్వాదం కోరుకుంటారు. దేవశయనీ ఏకాదశికి సిద్ధమయ్యే భక్తులు,మునుపటి దశమి తిథి నాడు కొన్ని ఆచారాలను పాటించడం ద్వారా ప్రారంభిస్తారు. వారు తామర ఆహారం, ఉప్పు, బార్లీ, మాంసం, గోధుమలు, పప్పు ధాన్యాలు తినకుండా ఉంటారు. వారి మనస్సు, శరీరాన్ని శుద్ధి చేసుకోవడానికి నేలపై పడుకుంటారు. దశమి, ఏకాదశి తిథి రెండింటిలోనూ నిజం మాట్లాడాలి. ఉపవాసం దశమి తిథి నాడు ప్రారంభమై ద్వాదశి తిథి ఉదయం వరకు కొనసాగుతుంది.భక్తులు ఏకాదశి తిథి నాడు, భక్తులు ఉదయాన్నే నిద్రలేచి, స్నానం చేసి విష్ణువును భక్తితో పూజిస్తారు. ఎర్రటి వస్త్రంతో కుంభాన్ని కట్టి, దాని పైన భగవంతుని విగ్రహం లేదా చిత్రాన్ని ఉంచుతారు. ఆ తర్వాత కుంభాన్ని పూజిస్తారు, తరువాత ధూపం, దీపాలు వెలిగించి పువ్వులు విష్ణువుకు సమర్పిస్తారు.ఈ ఆచారాలు,ఉపవాస నియమాలను పాటించడం ద్వారా, భక్తులు తమ ఆత్మలను శుద్ధి చేసుకోవడానికి మరియు ఆధ్యాత్మిక వృద్ధిని సాధించడానికి ప్రయత్నిస్తారు. భక్తి మరియు అంకితభావంతో, వారు ఉపవాసాలు పాటిస్తూ విష్ణువును పూజిస్తారు, ఈ ఏకాదశి పాటించడంలో ఒక కాలతీత కథ ఉంది. నీతిమంతుడైన మాంధాత రాజు తన రాజ్యం మూడు సంవత్సరాల కరువుతో బాధపడుతూ, ప్రజలు ఆకలితో ఇబ్బంది అలమటిస్తూ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడు. పరిష్కారం కనుగొనాలని నిశ్చయించుకున్న మాంధాత రాజు పవిత్ర పురుషుల నుండి జ్ఞానం కోసం ఒక ప్రయాణాన్ని ప్రారంభించాడు. చివరికి అతనికి మార్గదర్శకత్వం అందించినది అంగీర మహర్షి, దేవశయని ఏకాదశి నాడు విష్ణువును పూజించి,అత్యంత భక్తితో ఉపవాసం ఉండాలని రాజుకు సలహా ఇచ్చాడు.మాంధాత రాజు తన రాజ్యానికి తిరిగి వచ్చి తన ప్రజలతో కలిసి దేవశయని ఏకాదశి ఉపవాసం ఆచరించడం ప్రారంభించాడు. వారు విష్ణువును హృదయపూర్వకంగా పూజించడంతో, రాజ్యం యొక్క అదృష్టం మారడం ప్రారంభమైంది. వర్షాలు తిరిగి వచ్చాయి. వాటితో పాటు పంటలు సమృద్ధిగా పండి కరువు పోవడం వలన రాజ్యం మళ్ళీ అభివృద్ధి చెందింది. మాంధాత రాజు ప్రజలు సంతోషించారు. పురాణాల ప్రకారం, దేవశయని ఏకాదశి ఉపవాసం భక్తితో ఆచరించే వారికి శాంతి, ఆనందం, శ్రేయస్సు లభిస్తుంది. ఈ పవిత్ర రోజున విష్ణువును పూజించడం ద్వారా, భక్తులు జనన మరణ చక్రం నుండి విముక్తి పొంది,చివరికి మోక్షాన్ని పొందవచ్చు.

- ఆళవందార్ వేణు మాధవ్
8686051752

అధర్మాన్ని సవాల్ చేసిన 'కర్బలా'

ప్రపంచ రాజకీయాలు అంగబలం, ఆర్థికబలం, అప్రజాస్వామికం, అధికార మాయాజాలం, బలవంతపు న్యాయం కలయికగా మారిపోతున్న ఈ కాలంలో, కర్బలా సంఘటన ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దంపడుతోంది. అది ఓ యుద్ధ ఘట్టమే కాదు. అసత్యానికి, అప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన ఓ సాహసోపేత తాత్విక ఉద్యమం. హజ్రత్ ఇమామె హుసైన్(ర)పోరాటం భౌతికరణమే కాక, చైతన్యం నింపిన మౌన విప్లవంగా చరిత్ర సృష్టించింది.

ఇమామె హుసైన్(ర)లక్ష్యం పదవీ సాధన కాదు. ఆయన పోరాటం నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, నిర్లిప్తంగా ఉన్న సమాజాన్ని చైతన్యపరచడం. ఇది నేటి మన దేశ రాజకీయాలకే కాదు, అంతర్జాతీయ రాజకీయాలకూ వర్తిస్తుంది. ప్రజాస్వామ్యం ముసుగులో, నియంతృత్వ విధానాలను అమలు చేసే ప్రభుత్వాలు పెరిగిపోతున్న సమయంలో, హజ్రత్ ఇమామె హుసైన్ (ర) లాంటి నైతిక శక్తి కలిగిన ధీరోదాత్తులు ధైర్యంగా ముందుకు రావడం నేటి సమాజానికి అవసరం.

కర్బలా సంఘటన ఒక నిత్యజీవిత నైతిక శిక్షణ. అధికారం లభించినంత మాత్రాన ధర్మానికి ధోకా లేదన్న భావన సరికాదు. హజ్రత్ ఇమామె హుసైన్(ర)భౌతికంగా ఓటమి చెందినా నైతికంగా ఆయన గెలిచారు. ఆయన దేహం గాయాలతో జల్లెడై పడి పోయినా, ఆయన ఆత్మ, ధర్మం కోసం, ప్రజాస్వామ్యం కోసం సజీవంగా నిలిచి ఉంది. శతాబ్దాలుగా జయగానం వినిపిస్తూనే ఉంది.

నేడు ప్రపంచంలో అనేక చోట్ల మైనారిటీలపై దాడులు, హక్కుల హననం జరుగుతోంది. రోజురోజుకూ ప్రభుత్వ నియంత్రణ, నిర్బంధాలు పెరిగి పోతున్నాయి. రాజ్యాంగ చట్టాలను ఉల్లంఘిస్తూ, అభిప్రాయ స్వేచ్ఛను ఖూనీ చేస్తుంటే, దానిపై నిరసన తెలిపే నైతిక ధైర్యం తగ్గిపోతోంది. అలాంటి సమయంలో కర్బలా సంఘటన

ప్రజాస్వామ్య సమరం ఎలా ఉండాలో చెప్పే చైతన్యవంతమైన మార్గదర్శకం.

లౌకిక దేశాలుగా పేరు గాంచిన ఎన్నో సమాజాలు, నేడు మత ఆధారిత రాజకీయం వైపు ప్రయాణిస్తున్నాయి. ఇలాంటి ప్రజాస్వామ్య దుర్వినియోగానికి ప్రత్యామ్నాయంగా హజ్రత్ హుసైన్(ర)స్థాపించిన ధర్మ ఆధారిత నైతిక పోరాటం ఒక మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇదే మార్గం నేడు గాజా వీధుల్లో, ఫలస్తీనా ప్రజల శ్వాసలో వినిపిస్తోంది. వేలాది చిన్నారుల రక్త సిక్త దేహాల వెనక హక్కుల కోసం చేసిన ప్రతిఘటన ఉంది. పలస్తీనా ముస్లింల అర్తనాదాల్లోనూ, ప్రపంచం వహిస్తున్న మౌనంలోనూ, ఓ హుసైన్ (ర) ధైర్యం ప్రతిధ్వనిస్తోంది. హక్కుల కోసం గళమెత్తుతున్న పీడిత వర్గాలకు కర్బలా సంఘటన పోరాట స్ఫూర్తిగా నిలుస్తోంది.

అమెరికా నుండి అరబ్ దేశాలదాకా, భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశాల్లోనూ ప్రభుత్వ అధికార దుర్వినియోగాలు, మత రాజకీయం, జాతి ఆధిపత్య వ్యూహాలు ప్రజల మనసులను విభజిస్తున్నాయి. ఈ విభజనల మధ్య, హజ్రత్ హుసైన్ (ర) చూపించిన మార్గం 'అధర్మానికి తలవంచకూడదు, అసత్యానికి సహకరించకూడదు, ధర్మాన్ని తాకట్టు పెట్టకూడదు' అనే సందేశం నేడు మరింత ప్రాసంగికంగా మారుతోంది.

హజ్రత్ ఇమామె హుసైన్ (ర) పోరాటం ఆయుధాలతోకాదు, విలువలతో సాగింది. కర్బలా పోరులో శత్రుసైన్యం అస్త్ర శస్త్రాలతో సాయుధులై ఉన్నప్పటికీ, ఎటువంటి వనరులూ లేని ఇమామె హుసైన్ ఒంటరి పోరాటం వెనక విలువలే ఆయుధాలుగా నిలిచాయి. అవే ఆయనకు అమరత్వం అందించాయి. ప్రపంచం యజీద్లను కొంతకాలంపాటు తట్టుకోగలదేమో కాని, హుసైన్లను మాత్రం శాశ్వతంగా మర్చిపోలేదు. నియంతృత్వం, జులుం ఇలాగే కొనసాగితే, ప్రజల నిస్సహాయత మౌనం వహిస్తే, ఏదో ఒక రోజు, మరో హుసైన్(ర)లేచి నిలబడతాడు. నియతృత్వ యజీదులకు సవాల్ విసురుతాడు. ఇది చరిత్ర చెబుతున్న సత్యం.

కనుక కర్బలా సంఘటనను నేటి రాజకీయ నేతలు, సామాజిక కార్యకర్తలు, విద్యావంతులు, ప్రతి ఒక్కరూ ఒక నైతిక సంస్కారంగా చూడాలి. నైతిక విలువలు ఒక వ్యక్తితో మొదలై, సమాజాన్ని ఎలా ప్రభావితం చేయగలవో చెప్పే చరిత్ర కర్బలా. ఇది కేవలం మతానికీ, మూల్యాలకీ పరిమితం కాదు, ఇది ప్రజాస్వామ్యానికి తాత్విక మూలాధారం.

ఈ నేపథ్యంలో, కర్బలా ఒక మత సంఘటనగా కాక, ఒక ఆత్మశుద్ధి ప్రయాణంగా భావించాలి. అది తన ప్రయోజనం కోసం కాక, ప్రజాస్వామిక సమాజ పునర్నిర్మాణం కోసం చెలరేగిన విలువల సంచలనం. నేటి యువత, రాజకీయవేత్తలు, ధార్మిక పండితులు, నేతలు ఇమామె హుసైన్ (ర) నుండి స్ఫూర్తి పొందాల్సిన సమయమిది. సత్యపథానికే కాదు, సమానతా శక్తికీ, మానవ హక్కుల పరిరక్షణకీ ఇది మార్గదర్శకం. కాబట్టి, కర్బలాను స్మరించుకోవడం అంటే శోకించడం కాదు, మార్పును ప్రారంభించడం. నైతిక పోరాటాన్ని పునఃప్రారంభించడమే.

- యండి. ఉస్మాన్ ఖాన్
9912580645

వేతన సంఘంపై కేంద్రం తాత్సారం

ఎనిమిదో వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర సర్కారు ప్రకటించి ఆర్నెల్లు కావొస్తోంది. దీని సిఫార్సులు జనవరి 1, 2026 నుంచి అమలు కావల్సి ఉండగా దానికి ఇంతవరకూ అతీ గతీ లేదు. కమిటీకి ఛైర్మన్, సభ్యులను నియమించడం గాని, 'టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్' లను ఖరారు చేయడం గాని నేటికీ జరగలేదు. పదేళ్ళకోసారి ఏర్పాటయ్యే కేంద్ర వేతన సంఘాలు, సాధారణంగా వాటి గడువు తేదీకి ఒకటి రెండు సంవత్సరాలు ముందుగానే నియమించబడి కార్యకలాపాలు ప్రారంభిస్తాయి.

అలాంటిది 8వ పే కమిషన్ ఇంతవరకు రూపొందలేదంటే, అసలు దీని సిఫార్సులు జనవరి 2026లో అమలవుతాయో లేదో అనే సందేహం తలెత్తుతోంది.

మోదీ సర్కార్ కావాలనే కాలయాపన చేస్తోందోమో అనిపిస్తోంది. దీనికి తోడు ఆర్థికబిల్లు 2025లో కేంద్ర ఉద్యోగుల 'పెన్షన్ రూల్స్' ని సవరించే ఒక కొత్త అధ్యాయాన్ని చేర్చారు. తద్వారా పెన్షన్ సవరణలపై పే కమిషన్ సిఫార్సులను ఎప్పుడు, ఎలా అమలు చేయాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఈ పరిణామంతో లక్షలాది మంది పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారు. వేతన సంఘాల సిఫార్సుల ఆధారంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు న్యాయమైన జీతాలు, పెన్షన్లు చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నేడు అధిక ధరలు, ద్రవ్యోల్బణాలతో జీవన వ్యయాలు పెరిగి అల్ప, మధ్యాదాయ ఉద్యోగులు, పెన్షనర్లు నానా ఇక్కట్లు పడుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు దేశ అభివృద్ధి కోసం పనిచేస్తారు. వేతనాలు, పెన్షన్లను పెంచడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అంటూ ఎనిమిదో పే కమిషన్ ఏర్పాటు సందర్భంలో ప్రధాని మోదీ వక్కాణించా రు. కానీ వేతన సంఘం నియామకంలో జరుగుతున్న అమిత జాప్యం పలు అనుమానాలకు దారితీస్తోంది.

ప్రభుత్వం తెచ్చిన ఆర్థికబిల్లు సవరణతో పెన్షనర్ల మధ్య వివక్షత సృష్టించి కొత్తవారికి మాత్రమే వేతన సంఘం సిఫార్సులను వర్తింపచేస్తారేమో అని ప్రస్తుత పెన్షనర్లు భయాందోళనలు చెందుతున్నారు. కాబట్టి కేంద్రం కాలయాపన చేయకుండా 8వ వేతన సంఘానికి సభ్యులను నియమించి, దాని సిఫార్సులను ఎటువంటి వివక్షత లేకుండా జనవరి 2026లో అందరికీ అమల య్యేట్లు తక్షణ చర్యలు గైకొనాలి.

- పి.వి.ప్రసాద్
9440176824

యుద్ధానికి అంతం లేదు

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం రోజు రోజుకు ఉధృతం అవుతోంది. ఈ యుద్ధం ఇలాగే దీర్ఘ కాలం కొన సాగిన ఆశ్చర్య పొనవసరం లేదు. శాంతికి కృషి చేయాలనే ఆలోచన ఏ దేశానికి లేదు. మొన్నటికి మొన్న రష్యా దాదాపు 400 పైనే డ్రోన్ ల దాడి చేసింది. ఇది రష్యా చరిత్రలోనే అతి పెద్ద దాడి. ఇంతకు మునుపు ఎప్పుడు రష్యా అలా చేసింది లేదు. ఉక్రెయిన్ కూడా కొన్నిటిని కూల్చేశామని చెబుతోంది. జరిగిన నష్టం రెండు దేశాలకు అపారం. నిజానికి అక్కడి పౌరులు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. శాంతికి అడుగు పడకపోవడం శోచనీయం. ఇది ఇలా ఉంటే యుద్ధాన్ని మరో కోణం లోకి రష్యా తీసుకుపోవడం భయభ్రాంతులను చేస్తోంది. అదేమిటంటే తాజాగా రష్యాకు ఉత్తర కొరియా పూర్తిగా మద్దతు ఇస్తోంది. రష్యాకు సహకారాన్ని ఇస్తోంది.ఉక్రెయిన్ చెప్పినట్లు రష్యా, ఉత్తర కొరియా సైన్యాన్ని వినియోగిస్తోందని భోగట్టా. ఉత్తర కొరియా సేనలు రష్యాకు అండగా నిలబ డటం చూస్తే యుద్ధం ఇప్పట్లో ముగిసే లా లేదు. 30,000 వేల మంది ఉత్తర కొరియా సేనలు రష్యా సైన్యం లో చేరితే మాత్రం ఉక్రైన్ కొత్త చిక్కులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ దిశలో రష్యా నేవీ చీఫ్ మిఖాయిల్ గుడకొవ్ హత్యకు కు గురి కావడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఉక్రెయిన్ పనే అయివుంటుందని రష్యా అను మానం. ఇలా ఒకరికొకరు రెచ్చి పోవడం చూస్తే యుద్ధం తీవ్రం అవుతుందని తెలుస్తోంది. శాంతి ని కాంక్షించాలని టర్కే ప్రయత్నం విఫలం అయింది. ఇప్పుడు ఏ దేశం కూడా రష్యా, ఉక్రైన్ యుద్ధం ఆపటానికి ముందుకు రావడం లేదు. కారణం రెండు దేశాల నేతలకు శాంతి అనే మాట గిట్టడం లేదేమో అని పిస్తోంది. లేకపోతే యుద్ధం పురిట్లోనే ఆగిపోయి ఉండేది. యుద్ధాన్ని ఆపు తానన్న ట్రంప్ కూడా ఏమి చేయలేని స్థితి. రష్యా కు, ట్రంప్ గట్టిగా చెప్పలేడు. కారణం రష్యా, అమెరికా దేశాలు భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలు. చెప్పినా రష్యా ఏ మేరకు వింటుందో లేదో అనే అనుమానం. ఉక్రెయిన్ కు మాత్రం అమెరికా తగిన సహాయం చేస్తోంది. యుద్ధం ఆగిపోవాలం టే ఉక్రెయిన్‌ను ట్రంప్ గట్టిగా హెచ్చరిస్తే ఆగిపో తుంది. మరి ఎందుకు ట్రంప్ ఉక్రెయిన్‌ను వారించ లేదో అర్థం కాలేదు. ఇప్పటికే రెండు దేశాలలో పర్యాటకులు లేరు. దానితో పర్యాటక రంగం కుదేలైయింది. ఆదాయం రెండు దేశాలకు తగ్గి పోయింది. రెండు దేశాలలో సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. దాడులతో అవి శిదిలావస్థ లో ఉన్నాయి. వాటి పునర్నిర్మానం బహు ఖర్చు తో కూడుకున్న పని. ఇప్పటికైనా నేతలు తమ పట్టు సడలించి దేశ ఔన్నత్యం కొరకు, ప్రజల కొరకు, అభివృద్ధి కొరకు సహాయం అందించు కుంటే ప్రజలు హర్షిస్తారు.కాని ఆ దిశలో ఈ దేశాలు ఆ పని చేయ వు. పైచేయి సాధించాలానే తలంపు ఉంటుం ది. కనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కు అంతం లేదు.

- కనుమ ఎల్లారెడ్డి
93915 23027

విడాకులను ఆశ్రయిస్తున్న ఆధునిక జంటలు

కాలం మారుతోంది. టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతోంది. డిజిటల్ మనుషుల ఆలోచన ధోరణి సైతం మారుతోంది. జీవనశైలిలో సమూల మార్పులు వస్తున్నాయి. చిత్ర విచిత్ర పోకడలు మొలుచుకొస్తున్నాయి. నేడు నిద్ర విడాకులు (స్లీప్ డైవర్స్) ట్రెండ్ నడుస్తోంది. నిద్ర విడాకులు లేదా స్లీప్ డైవర్స్ అనే ఆలోచనలు ఇటీవల బహుళ ప్రచారంలోకి వచ్చింది.

నిద్ర విడాకులు అనే పదం ఒక విషాదకర, అసౌకర్య సమస్యగా కనిపిస్తున్నది. నిద్ర విడాకులు అంటే జంట విడిపోవడం కాదు. మూడింట ఒక వంతు దంపతులు లేదా ప్రేమ భాగస్వాములు వేరు వేరు గదుల్లో లేదా వేరు వేరు పడకలపై నిద్రించడం, లేదా వేర్వేరు సమయాల్లో పడుకోవడం సాధారణంగా జరుగుతున్నట్లు గమనించారు. జీవిత భాగస్వాములు పలు కారణాలతో వేర్వేరు గదుల్లో పడుకోవడం లేదా ఒకే గదిలోని రెండు వేర్వేరు పడకలపై నిద్రించడాన్ని నిద్ర విడాకులు లేదా స్లీప్ డైవర్స్ అని నిర్వచిస్తున్నారు.

నిద్ర విడాకుల వల్ల కొన్ని జంటలకు ప్రయోజనం జరిగితే మరి కొన్ని జంటలు చివరికి మళ్లీ ఒకే మంచంలో నిద్రించడం జరుగుతుంది. నిద్ర విడాకుల వల్ల ఆయా పరిస్థితులను బట్టి లాభాలు, నష్టాలు కూడా ఉన్నాయి.

నిద్ర విడాకులకు కారణాలు:

నిద్ర అంతరాయాలను తగ్గించడానికి నిద్ర విడాకులు ఉపయోగపడతాయి. జంటలో ఒకరికి గురక అలవాటు (స్లీప్ అప్నియా), నిద్రలో మాట్లాడే స్వభావం, నిద్రలేమి, శ్వాస ఇబ్బందులు, వేరు వేరు సమయాల్లో నిద్ర పోయే ప్రణాళికలు, తల్లితండ్రులతో మాట్లాడడం, కాళ్ల కదలికలు, అర్ధరాత్రి వరకు టివీ చూడడం లేదా సెల్ఫోన్ను వాడడం, నిద్రలో వస్తువులు విసరడం, గట్టిగా కౌగిలించుకోవడం, దిండు లేదా దుప్పటిని కౌగిలించుకోవడం, రాత్రి మూత్ర విసర్జనకు 2 లేదా 3 సార్లు లేవడం, భాగస్వామి నిద్రలో అసమానతలు, ఇద్దరిలో ఒకరు లైట్ వేసుకుందామని అనడం, ఇద్దరిలో ఒకరికి నిద్రలో లేచి నడిచే అలవాటు లాంటి కారణాలతో మరొకరు నిద్రకు దూరం కావడం లేదా నిద్ర భంగం కావడం జరుగుతుంది.

నిద్ర విడాకుల వల్ల ప్రయోజనాలు:

సందర్భాల్లో ఇద్దరు వేర్వేరు గదుల్లో అయినా లేదా ఒకే గదిలో వేర్వేరు పడకలపైన నిద్రిస్తే ఇద్దరికీ నిదురించే అవకాశం కలిగి ఆరోగ్య భాగ్యాలు సమకూరుతాయి. బెడ్

పార్టనర్ వల్ల కలిగే అంతరాయాలను నిద్ర విడాకులతో నివారించడం వల్ల 53 శాతం మందికి నిద్ర నాణ్యత పెరిగినట్లు తేలింది. నిద్ర విడాకులకు కట్టుబడి ఉన్న జంటల్లో కనీసం ఒక గంట వరకు నిద్రించే సమయం పెరిగినట్లు స్పష్టం అవుతున్నది. విడివిడిగా పడుకోవడం వల్ల నిద్ర మెరుగుపడడం, అలసట తగ్గడం ఫలితంగా ఆరోగ్యాలు కూడా కుదుట పడినట్లు తేలింది.

నిద్ర విడాకులను పాటించని యెడల నిద్రలేమి సమస్య ఉత్పన్నమై కోపం పెరగడం, జగడాలు పెరగడం, విభేదాలు ముదరడం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో తమ భాగస్వామిని కొట్టడం, తన్నడం, ఆకస్మిక హింసాత్మక చర్యలకు పూనుకోవడం జరిగే సందర్భాల్లో నిద్ర విడాకులు మాత్రమే ఉత్తమ మార్గంగా పాటించడం మంచిది.

నిద్ర విడాకుల వల్ల నష్టాలు:

నిద్ర విడాకులను పాటించడానికి రెండు విడివిడిగా గదులు ఉండాలి కాబట్టి డబుల్ బెడ్ రూం ఇళ్లు లేదా ఒకే గదిలో రెండు మంచాలు అవసరం అవుతూ ఖర్చులు పెరుగుతాయి. నిద్ర విడాకుల ఆలోచనలను పాటించడం వల్ల జంట మధ్య సాన్నిహిత్యం, లైంగిక జీవితంపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. నిద్ర విడాకులతో వేర్వేరు గదుల్లో పడుకోవడం వల్ల కొంత మందిలో ఒంటరితనం వల్ల నిద్రకు భంగం లేదా నిద్ర నాణ్యత తగ్గడం కూడా కలుగవచ్చు. ఇలాంటి సందర్భాల్లో తిరిగి ఇద్దరు ఒకే బెడ్పై పడుకొని మెరుగైన నిద్రను పోవచ్చు. కొంత మంది ఒంటరిగా పడుకోవడంతో అభద్రతకు, రాత్రిపూట భయానికి లోను కావచ్చు. ఇలాంటి సందర్భాల్లో ఆరోగ్యాలు దెబ్బతింటాయి.

నిద్ర విడాకుల సమస్యకు విరుగుడు:

జీవిత భాగస్వామి అలవాట్ల వల్ల మీ నిద్రకు భంగం కలిగితే, మీ భాగస్వామితో నేరుగా చర్చించి నిద్ర విడాకులను పాటించవచ్చు. గురక వల్ల నిద్ర విడాకులు చేయాల్సి వస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించినగురక సమస్యకు పరిష్కారం వెతకవచ్చు. వేరు వేరు నిద్ర సమయాలు ఉన్న జంటలు తమ జీవనశైలినా మార్చుకొని ఇద్దరు ఒకే సమయంలో నిద్రకు ఉపక్రమించవచ్చు.

జంటలో ఒకరు లైట్ కావాలని అన్నపుడు మరో వ్యక్తి కంటికి ముసుగు ధరించవచ్చు. జంటలో ఒకరికి మెత్తటి పరుపు, మరొకరికి గట్టిగా ఉండే పరుపు కావాలన్నపుడు ఒకే మంచంలో రెండు వేర్వేరు పరుపులను కూడా వాడుకునే స్కాండినేవియన్ శైలిని పాటించవచ్చు. జంటలో ఒక్కరికి తన్నే లేదా కాళ్లు కదిపే అలవాటు ఉన్నట్లు అయితే ఒకే బెడ్పై పడుకుంటూ ఇద్దరి మధ్య దిండ్లు కూడా పెట్టుకోవచ్చు. నిద్ర విడాకులు పాటించడం అనే ఆలోచనలు నిరుత్సాహకరంగా అనిపించవచ్చు. ఇద్దరు ఒకే గదిలో పడుకొని సరైన సమయం నిద్ర పోని యెడల దీర్ఘకాలిక అనారోగ్యాలు కలగవచ్చు కాబట్టి దీనిని నిద్ర మెరుగుపడడం కోసం వాడుకోవడం మంచిది. రోజంతా కలిసి ఉంటూ నిదురించే సమయాల్లో విడాకులు తీసుకోవడం నేర్చుకొండి. మళ్లీ పరిస్థితులు మెరుగుపడితే తిరిగి ఒకే గదిలో ఒకే మంచంలో పడుకోవడం ఎప్పుడైనా మొదలు పెట్టవచ్చు. ఒకవేళ ఒకరికి గురక సమస్య ఎక్కువగా ఉంటే మరొకరి నిద్రకు తీవ్ర భంగం కలుగుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఇద్దరూ చక్కగా చర్చించుకొని నిద్ర విడాకులను పాటించవచ్చు. నిద్ర విడాకులు బంధాలను దూరం చేయడానికి కాదని, బంధాలను ఆరోగ్యంగా కొనసాగించడానికని మరువరాదు.

- డా. మధుసూదన్ రెడ్డి బుర్ర
9949700037

గణాంక శాస్త్ర పితామహుడు 'మహలనోబిస్'

ప్రస్తుత వేగవంతమైన యుగంలో మెరుగైన గణాంకాలు మెరుగైన జీవి తాలను అందిం చడ నికి అవసరం. గణాంకాలు అవసరం లేని రంగం ఏదైనా ఉందంటే అది శాస్త్రమే కాదని చెప్పొ చ్చు. ఒక రంగానికి సంబంధించిన ప్రస్తుత గణాంకాల సమాచార విశ్లేషణ ఆధారంగా భవిష్యత్తులో ఆ రం గంలో అవసరమైన అనేక పోకడలను ఊహిస్తాం. ఉదాహరణకు ఈ రోజున ఉన్న జనాభా సంఖ్యను బట్టి రాబోయే పదేళ్లలో అనేక విషయాలలో జనాభా తీరును అంచనా వేయగలుగుతున్నాం. దేశాల బడ్జెట్ తయారీకైనా, సంక్షేమరంగంలోనైనా, సేవారంగంలోనైనా ఇలా ఏ రంగంలోనైనా గణాం కాలు అవసరం. గణాంకాలు జాతీయ, అంతర్జాతీ యంగా ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, వ్యాపా ర, శాస్త్రీయ, వాతావరణ, స్టాక్ మార్కెట్, బ్యాంకింగ్, భీమా, బడ్జెట్, పర్యావరణం, ఆరోగ్యం, అంత రిక్షం లాంటి అనేక రంగాలలో పరిశోధనలను నిర్వహించడానికి, ఫలితాలను మూల్యాంకనం చేయడానికి, విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడానికి, సమాచార నిర్ణయాలు తీసుకోవ డానికి, పరిశోధించడానికి, అధ్యయనం చేయ డానికి ఉపయోగ పడతాయి. ఇక పాలనలో గణాం కాలుచాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ విధానాలను ఎంచుకోవడానికి, పనులు ప్లాన్ చేసుకోవడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇవి ప్రాధాన్య తనిస్తాయి. వనరులను సమర్థవం తంగా వాడుకోగలం, సామాజిక-ఆర్థిక పథకాలను ప్రభావవంతంగా రూపొందించగలం. నిరుద్యోగం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ వృద్ధిని అంచనా వేయడానికి ఇవి అవసరం. దేశాభివృద్ధిని పర్య వేక్షించడానికి, అసమానతలను తగ్గించడా నికి, జనాభా లెక్కలు, జాతీయ సర్వేలు, జీడీపీ అంచ నాల వంటి అన్ని సర్వేలలోనూ గణాంకాలు ఒక సాధనంగా ఉపయోగపడతాయి. అన్ని రంగా లలో గణాంకాలు లేనిదే అభివృద్ధిని ఊహించ లేము. ఇటువంటి గణాంకాల ప్రాముఖ్యతను, అవస రాన్ని తెలియజేయడానికి మన దేశంలోని గొప్ప గణాంకవేత్తలలో ప్రముఖులు, భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థల పితామహుడు, గణాం కాలు, ఆర్థిక ప్రణాళిక రంగాల్లో విశేష కృషి చేసిన ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసింది. ఆయన జన్మదినాన్ని ప్రతి సంవత్సరం జాతీయ గణాంకాల దినోత్స వంగా మన భారత ప్రభుత్వం జరుపుతోంది. దేశంలో పరిశ్రమలు లేని కారణంగా నిరుద్యోగం తాండవించింది. దీనికి విరుగుడుగా నాటి ప్రధాని నెహ్రూ గారి ఆలోచనల నుండి పురుడు పోసు కొన్న పంచవర్ష ప్రణాళికల్లో భాగంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికీకరణకు పెద్దపీట వేశారు. దాని రూపకల్పనలో కీలక పాత్ర పోషించినది ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఈయన భారతీయ గణాంక సంస్థ స్థాపకుడు. భారత మొదటి ప్రణాళికా సంఘంలో సభ్యుడు కూడా. మహల నోబిస్ అప్పటి బెంగాల్ ప్రెసిడెన్సీ విక్రంపూర్‌లో జన్మించారు. కలకత్తా విశ్వవిద్యా లయంలో ప్రముఖ శాస్త్రవేత్తలు జగదీష్ చంద్ర బోస్, ప్రఫుల్ చంద్రరాయ్ వంటి వారు ఇతనికి గురువులు. 1912లో భౌతిశాస్త్రంలో పట్టా పొంది, లండన్ కేంబ్రిడ్జ్ కింగ్స్ కళాశాలలో ఉన్నతవిద్యను అభ్యసించారు. అక్కడ నుండి మనదేశానికి తిరిగి వచ్చి 1932లో భారతీయ గణాంక సంస్థను (ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్)ని స్థాపిం చారు. 1950లో విధాన ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక డేటాను సేకరించడానికి ఆయన నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్)ను ఏర్పాటు చేశారు. ఈ ఏడాదిలోనే మొదటి డిజిటల్ కంప్యూ టర్ తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. దీన్ని బట్టి చూస్తే ఆయన గణాంక రంగంలో ఎంత ముందు చూపు ఉందో ఇట్టే తెలుసుకోవచ్చు. గణాంక రంగంలో ఆయన ఎన్నో పరిశోధనలు చేశారు. అందుకే ఆయనను భారతీయ గణాంక పితామహుడని పిలుస్తారు. భారతీయ గణాంక సంస్థకు కార్యదర్శిగా, భారత ప్రభుత్వ కేబినేటుకి గణాంక సలహాదారుడు గాను పనిచేశారు. ఆయన ఆవిష్కరించిన 'మహలనోబిస్ డిస్టెన్స్' పద్ధతి అనేది గణాంక డేటా విశ్లేషణలో అత్యంత ప్రజాదరణ పొందిన కొలమానాలలో ఒకటి. గణాంక విశ్లేషణలో నమూనా పద్ధతుల ప్రాముఖ్యతను సూచించే పైలట్ సర్వేలను ప

అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం...

ప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నా...

కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా...

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్...



హుజురాబాద్, జూలై 5 (మనం న్యూస్): గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో శనివారం పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, జమ్మికుంట మండలం గండ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మోదీ ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, తాను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమేనని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చినని అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చినట్టు చెప్పారు. ఏ దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయని అన్నారు. తాను 5 ఏళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసిందని అయిన ప్రజల కోసం మోదీని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చానని అన్నారు. ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చిందని మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చిందని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నానని అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలందరితో కలిసి అన్ని గ్రామాలు, మండలాలను అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అందులో భాగంగా సి ఆర్ ఐ ఎఫ్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినట్లు చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గంలో 31 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించామని మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినట్లు చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీర్వాదంతో ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లకుపైగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో మీ అందరికీ తెలిసిందేనని అన్నారు. మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే మొదలు కాబోతోందని ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తరువాత అభివృద్ధే మా ధ్యేయం అని అన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నానని అందరూ సహకరించాలని, అంతిమంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి, బిఆర్ఎస్ నాయకులతోపాటు ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్,జులై 05 (మనం న్యూస్) : జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఎం సంప్రీత్ 60 మీటర్లలో గోల్ మెడల్, లాంగ్ జంప్ గోల్ మెడల్,జి హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్ మెడల్, లాంగ్ జంప్ గోల్ మెడల్, 600 మీటర్లలో గోల్ మెడల్, ఎస్ గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్,లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా 14 సంవత్సరాల బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్,600 మీటర్ బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 6వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ వీ ఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల జూలై 5(మనం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు లోని ఈ వీ ఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ కేంద్రంను సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అడిషనల్జ్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమానికి పకడ్బందీ చర్యలు

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు
- మంథని ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి/మంథని, జూలై 05 (మనం ప్రతినిధి): జర్నలిస్ట్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న, అధికారంలో ఉన్నా కూడా రాజకీయాలకతీతంగా మంథని ప్రజల శ్రేయస్సు అభివృద్ధి కోసం పని చేశానని అన్నారు. ప్రెస్ క్లబ్ లోని మీడియా మిత్రులు ఫోర్త్ పిల్లర్ లాగా తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. గత పాలకుల హయాంలో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పత్రికలు, పాత్రికేయ మిత్రులు వారధిగా ఉన్నారని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న పాత్రికేయులకు గతంలో పట్టాలు పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. జర్నలిస్ట్ మిత్రులు కోరిన విధంగా ఇందిరమ్మ ఇండ్లు, సిఎస్ఆర్ నిధులు, ఇతర సంక్షేమ పథకాలు అమలు లో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి మాత దేవాలయంలో అమ్మవారికి హోమం

కోరుట్ల జులై 05: (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వైభవంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హోమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు.

దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు. అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత సంతానంపై ఉంటుంది

- 30 రోజులలో ఇళ్లు ఖాళీ చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, జూలై 05 (మనం ప్రతినిధి): వయో వృద్ధుల సంరక్షణ చట్టం పరిధిలోని ఒక కేసు విచారించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 30 రోజులలో కొడుకు ఇళ్ళు ఖాళీ చేయాలని తీర్పును వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయో వృద్ధులు సంరక్షణ చట్టం పరిధిలోని కేసు విచారించారు. రామగుండం మండలములోని ఎఫ్.సి.ఐ ప్రాంతానికి చెందిన ఒక వృద్ధురాలు తన కుమారుడు తన సంక్షేమం, పోషణ చూసుకోవడం లేదని తనని మానసికంగా వేదిస్తూ భయ బ్రాంతులకు గురిచే స్తున్నాడని, అంతే కాకుండా శ్రీయుత రెవెన్యూ డివిజినల్ అధికారి, పెద్దపల్లి తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేయుటకు ఇచ్చినటువంటి ఉత్తర్వులు అమలు జరుగలేదని తెలుపుతూ తన భర్త నిర్మించిన ఇంటి నందు తన మిగిలిన శేష జీవితాన్ని అందులో ప్రశాంతంగా గడపాలని తన కుమారుడిని ఇంటి నుండి ఖాళీ చేపించి తనకు న్యాయం చేయమని కోరుతూ జిల్లా కలెక్టర్, పెద్దపల్లికి తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007 క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, దరఖాస్తును పరిశీలించి తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణ , సంరక్షణ చట్టం, 2007 క్రింద అప్పీలు గా నమోదు చేసి ఇరు వర్గాలకు నోటీసులు జారీ చేసి విచారణ జరుపగా అర్జీదారు కుమారుడు అర్జీదారు యొక్క పోషణ, సంక్షేమం సరిగా చూసుకోవడం లేదని అందువల్ల అర్జీదారు మానసికంగా వేదనకు గురిఅవుతున్నాడని తెలిసింది. ఈ విషయములో అర్జీదారు యొక్క కుమారుడికి ఇంటి నుండి ఎందుకు ఖాళీ చేయకూడదో తెలుపుటకు నోటీసులు జారీ చేయగా అర్జీదారు కుమారుడు అట్టి ఇల్లు వారసత్వ సంపద అని అందులో తనకు వాటా కలదని తెలిపినారు. ఈ అంశంలో పూర్తి విచారణ జరిపి తల్లిదండ్రులు, వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 లోని సెక్షన్ (23) , 21(3)(బీ) నియమం క్రమం అర్జీదారు యొక్క భద్రత, శ్రేయస్సు గౌరవాన్ని పరిగణనలోకి తీసుకొని అర్జీదారు యొక్క కుమారుడిని (30) రోజులలో ఇంటిని ఖాళీ చేస్తూ ఇకపై అర్జీదారునకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి ఆదేశాల అమలు జరిగేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి,పెద్దపల్లి , సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడమైనది. జన్మనిచ్చిన తల్లితండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన భాధ్యత వారి సంతానం పై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు గైకోనబడునని కలెక్టర్ తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జగిత్యాల జూలై 5 (మనం ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎల్.రమణ సూచన మేరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార మంగళవారం 9 గంటల నుండి 1 గంట వరకు శుభమస్తు ఫంక్షన్ హాల్ ' టౌన్ హాల్' లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.అనంతరం నాయకులు హెల్త్ కేర్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పోస్టర్ ను ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లారెడ్డి వీళ్ళేం మల్లేశం ,కృష్ణారావు,నిరంజన్ , రవీందర్ , గంగాధర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

- డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి
- ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి
- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

పెద్దపల్లి/మంథని, జూలై 05 (మనం ప్రతినిధి): ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వ లన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యా , వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తి చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నెర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు , విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని₹ మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం పంట లాభాలపై రైతులకు వివరించాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి

సిద్దిపేట, జూలై 5(మనంప్రతినిధి)ః శనివారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షా నిర్వహించారు. ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2025-26సంవత్సరానికి గాను 6500ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 3400 ఎకరాలు 847 మంది రైతులను గుర్తించడం 258 రైతుల నుండి 1901 ఎకరాల డిడి కలెక్షన్ జరిగిందని 61 రైతుల నుండి 350 ఎకరాల మొక్కలు పెట్టామని జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 1850 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట లో ఉన్న ఫ్యాక్టరీ పంపినట్లు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మసీ రిజిస్ట్రీ పూర్తి చేసి జిల్లా రైతులకు కేంద్రం అందించే అన్ని సౌలభ్యాలు అందేలా పని చెయ్యాలని ఆదేశించారు. జిల్లాలో పర్టిలైజర్ దుకాణాల పర్యవేక్షణ సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షీంచేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రెస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి.ఆయిల్ ఫ్రైడ్ అధికారులు ఇదివరకు వేసిన రైతులను ఒక ప్రణాళిక ప్రకారం తరచు కలిసి వారి యొక్క అనుభవాలను, సమస్యలు, ఇతరత్రా విషయాల గూర్చి చర్చించాలని తెలిపారు.

వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు రైతు వేదిక మరియు డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులు ప్రోత్సహించాలని కలెక్షన్ సెంటర్ సైతం ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫ్రైడ్ జాయింట్ డైరెక్టర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి

- పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, జూలై 5 (మనం ప్రతినిధి)ః పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిమాట్లాడారు. సమస్యలు, అవసరాలు,అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు.విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు . అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ల, జులై 5(మనం న్యూస్): వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం సూచించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి పలు వీదుల్లో పర్యటించి మహిళలకు తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాలు, దోమల వ్యాధులు, ఆహార కాలుష్యం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వర్షంలో తడి చేతులతో ఎలక్ట్రిక్ పరికరాలను ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.దోమలు పెరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలన్నారు. దోమతెరలు వాడటం, దోమల నివారణ మందులు వాడటం మంచిదని , డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది , గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రద్ధతో చదివి ఉన్నతంగా ఎదగాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి

రామచంద్రపురం, జూలై 4(మనం న్యూస్)ః విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. పటాన్ చెరు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను త్యజించాలి



- బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరిశర్మ

కోరుట్ల, జూలై 5 (మనం న్యూస్) ః మనిషి తనలోని ఈర్ష, అసూయ, అహం, ద్వేషాలను విడిచిపెడితే పరిపూర్ణ ఆనందం లభిస్తుందని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 2వ రోజు శనివారం వైభవంగా జరిగింది. సమితి అధ్యక్షులు మంచాల జగన్, కోశాధికారి రేగుంట రాజారాం దంపతులు గురువందన కార్యక్రమం నిర్వహించారు. ప్రవచనంలో భాగంగా వ్యాసుల వారు రచించిన అష్టాదశ మహా పురాణాలు మన దైనందిన జీవన విధానానికి మార్గదర్శకాలని మహేశ్వరశర్మ అన్నారు. ఈర్ష, అసూయ, అహంకారం, ద్వేషం అనే గుణాలు కలిగి ఉన్నవారు శత్రువులను పెంచుకుంటారని నారద పురాణంలో చెప్పబడిందన్నారు. ఈ గుణాలు కలిగిన వ్యక్తులు బంధు, మిత్రులకే కాకుండా చివరికి భార్య, బిడ్డలకు కూడా శత్రువుగా మారుతారని పేర్కొన్నారు. ఈ గుణాలను అదుపు చేసుకొని, జయించిన వ్యక్తి అందరి చేత ప్రేమించబడి గౌరవప్రదంగా జీవిస్తాడని వేదవ్యాస భగవానులు చక్కగా వివరించారని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, భోగ శ్రీధర్, మేడి లక్ష్మీకాంతం, ఎలిమి శంకర్, కంటాల రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ, జడ్పిటిసి సభ్యురాలు పడాల యాదమ్మ మృతి.

- యాదమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మహేందర్ రెడ్డి, సబితా రెడ్డి

చేవెళ్ల, జులై 5(మనం న్యూస్): అనారోగ్యంతో చేవెళ్ల మాజీ ఎంపీపీ, జడ్పిటిసి సభ్యురాలు పడాల యాదమ్మ వెంకటస్వామి శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు సొంత గ్రామమైన ముడిమ్యాలలో తన నివాసంలో యాదమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకట్ స్వామి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. యాదమ్మ చేవెళ్ల మండలానికి ఎన్నో సేవాలు చేసింది అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మండల నాయకులు, గ్రామస్థులు, పెద్ద ఎత్తున యాదమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి

కరీంనగర్, జూలై 05 (మనం బ్యూరో)ః చలో సచివాలయం ముట్టడిని పిలుపునిచ్చిన డివైఎఫ్ఐ నాయకత్వా నాయకుల అరెస్టులను నిరసిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా కండ్లపై నల్ల రెబ్బలతో కట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించామని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి తెలిపారు. స్థానిక తెలంగాణ చౌక్లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు ఉద్యోగ నోటిఫికేషన్ ఉద్యోగాలు భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ మృతి చెల్లిస్తామని ప్రకటించి నేటి వరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటువని ఆయన అన్నారు. అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎంపిక చేసి జూన్ రెండున నియామక పత్రాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశలవారీగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్త చేస్తామని ప్రకటించి నేటి వరకు జాబ్ క్యాలెండర్ నిబంధనలు పాటించకపోవడం ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.. డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా సచివాలయానికి ముట్టడిస్తే నాయకులను ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గుచేటువని ఆయన అన్నారు. సచివాలయం ముందు నాయకులు ముట్టడిస్తే వారిని ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి రాజు నాయక్, నాయకులు అశోక్, బాపు, తిరుపతి ,రూపేష్, రవీందర్, మహేష్, అభిలాష్, అభిమన్యు, సంతోష్, రాకేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిది పేదలకు భరోసా

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

48 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

రామచంద్రపురం, జూలై 5(మనం న్యూస్): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది భరోసాగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ఫీజుల విడుదల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

సిరిసిల్ల టౌన్ జూలై 05(మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోన్ని కళాశాలలు ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా గరల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు కడారీ శివ, నాయకులు జశ్వంత్, సుశాంత్, మహేష్, సంతోష్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి ఆదర్శం ఓంకార్

- ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు ఉపేందర్‌రెడ్డి

జమ్మికుంట జూలై5(మనం న్యూస్)ః ప్రజా సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు తన గళమెత్తి చట్టసభలకు వన్నెతెచ్చిన నేత, నేటి తరానికి ఆదర్శనీయులు కామ్రేడ్ ఓంకార్ అని ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో 'పౌరహక్కుల పరిరక్షణ-ఓంకార్ పాత్ర' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో ఎన్కౌంటర్ల పేరుతో అనేక మంది నక్సలైట్లను కాల్చి చంపారని వివరించారు. అందులో పోట్ల రామనర్సయ్యను అక్రమంగా నర్సంపేట పాకాల అడవులలో చిలుకలగట్టు గుట్టకు తీసుకెళ్లి చంపేశారని, ఖమ్మం అడవులలో సుమారు 200 మంది యువకులను కాల్చి చంపేశారని పేర్కొన్నారు. ఆ సందర్భంలో పుచ్చలపల్లి సుందరయ్య, ఓంకార్ అసెంబ్లీలో ఈ విషయాలు లేవనెత్తారని గుర్తుచేశారు. నక్సలైట్ల సిద్ధాంతాలు, విధానాలు వేరైనంత మాత్రాన మనుషులను పట్టుకొని కాల్చి చంపే హక్కు మీకెవరిచ్చారని ఆనాటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై శాంతిభద్రతలపై చర్చకు పట్టుబట్టి వాదించి బూటకపు ఎన్కౌంటర్లలో చంపిన ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి భార్గవతో కమీషన్ వేయించి, సదరు కమిటీ ముందు సాక్షులను తీసుకొచ్చి సాక్ష్యం ఇప్పించడంలో ఓంకార్ కీలకపాత్ర పోషించారని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ సర్కారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి అక్రమంగా ప్రతిపక్ష పార్టీ నాయకులను జైళ్లలో పెడుతున్నదని విమర్శించారు. ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టుటకు, దోచి పెట్టుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జూన్ 12 నుంచి జూలై 11 వరకు ఓంకార్ చూపిన మార్గంలో ప్రజాస్వామ్య, పౌరహక్కుల పరిరక్షణకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సరోజన, పిట్టల తిరుపతి, మదనయ్య, పిట్టల సుజాత, స్వర్ణలత, కళావతితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో అన్యాక్రాంత పర్వం

సర్వేనెంబర్ 817 లో విచ్చలవిడి కట్టడాలు?
పర్మిషన్ల పేరుతో ముఖాయింపు
చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
ఓ కే టీ పి ఎస్ ఏడిఈ స్థాయి అధికారి భారీ కట్టడం

పాల్వంచ, జులై 5(మనం న్యూస్): అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో అన్యాక్రాంతపర్వం యదేచ్ఛగా సాగుతోంది. 817 సర్వేనెంబర్ అసైన్డ్ భూమి. సుమారు 3 వేల ఎకరాల విస్తీర్ణంతో ఈ సర్వే నెంబర్ అక్రమార్కులకు చుట్టంగా మారింది. కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంతంలో కొందరు అక్రమార్కులు నకిలీ పత్రాలు సృష్టించి, భూదోపిడికి తెరలేపారు. ఓ వెంచర్ స్థాయిలో భారీ కట్టడాలకు శ్రీకారం చుట్టారు. విచ్చలవిడిగా నిర్మితమవుతున్న నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగాలు చోద్యం చూస్తున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ తహసీల్దార్ దృష్టికి సమస్య తీసుకెళ్లినప్పటికీ.. స్పందించకపోవడం గమనార్హం. సమాచారం కోరేందుకు జర్నలిస్టులు ప్రయత్నం చేసినా.. కాలయాపనతో రెవిన్యూ యంత్రాంగం దాటవేత ధోరణి ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

817 లో వాలిన 'భూ గద్దలు'

రియల్ ఎస్టేట్ పేరుతో ఈ భూమిపై కొందరు ప్రబుద్ధులు కన్నేశారు. బాహాటంగా భూ అక్రమనకు పాల్పడి, వెంచర్ తరహాలో కోట్ల వ్యాపారం చేపట్టారు. ఈ ఘటనపై గతంలో వివాదం చెలరేగింది. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ ప్రాంతంలో కొంత భూమిని కొనుక్కొని, రేకుల షెడ్డు నిర్మించుకున్న నేపథ్యంలో రియల్ వ్యాపారి అనుచరులు కూల్చివేతకు పాల్పడ్డారు. దీనిపై బాధితులు శాసనసభ్యులు కూనంనేని దృష్టికి సమస్య తీసుకెళ్లారు. గొడవ నేపథ్యంలో పోలీసులు వ్యాపారిపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇంత జరిగినా రెవెన్యూ యంత్రాంగం నుండి స్పందన కరువైంది. అసైన్డ్ భూమా? లేక పట్టానా అనేది తేల్చక అధికారి యంత్రంగం చేతులు ముడుచుకుని కూర్చోవడంతో, ఆ వివాదం పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.

భారీ మొత్తంలో చేతులు మారాయా?

817 వివాదాస్పద భూమిలో అధికార వర్గాలకు భారీ మొత్తంలో నగదు లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాల్వంచలో అక్రమ భూ లావాదేవీలకు కొదవలేదు. ఓ కే టి పి ఎస్ ఏ డి ఈ స్థాయి అధికారి భూమిని ఆక్రమించి, దర్జాగా భారీ ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. ఇదే ప్రాంతంలో పలువురు ఇండ్ల నిర్మాణం చేపట్టారు. అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారులు దృష్టి సారించి, చెక్ పెట్టేలా చర్యలకుప్రక్రమించాలని స్థానికులు కోరుతున్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందించటం అభినందనీయం

- మధిర మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్

మధిర,జూలై4(మనం న్యూస్)ః మధిర మండలం ప్రాథమికోన్నత పాఠశాల ఖమ్మంపాడు విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఆశాజ్యోతి ఫౌండేషన్ సౌజన్యంతో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్,ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు కోన లక్ష్మీ మోహన్ రావు చేతుల మీద 100 స్కూల్ బ్యాగులను 1000(వెయ్యి) నోటు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్వి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వేలాది రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ అందించినందుకు ఆశాజ్యోతి ఫౌండేషన్ వారికి మండల విద్యాశాఖ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ పాఠశాలకు ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా వితరణ రావడం లో చొరవ చూపిన వాసిరెడ్డి రాంమోహన్ కి ,కళ్యాణపు రాజా కి,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కోన లక్ష్మీ మోహన్ రావు గారు మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.చిన్నారులంతా బాగా చదువుకుని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోహన్ రావు మిత్రులు మాధవరపు నాగేశ్వరరావు ,కుడుముల వెంకట్రామి రెడ్డి , ఏ ఏ పి చైర్మన్ బంక.మాణిక్యమ్మ ,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మువ్వ వెంకయ్యబాబు,గ్రామస్థులు కళ్యాణపు రాజా,ఉపాధ్యాయులు ఎస్.కె మదార్,జి రామచంద్రారెడ్డి, ఆర్ బ్రహ్మ రెడ్డి, వి లక్ష్మీ ప్రసన్న, కె సునీత,ఎండి జమీర్, వి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బీకాంలో ఆర్జేసి విద్యార్థి కి ఖమ్మం ఫస్ట్

ఖమ్మం, జూలై 5(మనం న్యూస్): కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థి మానస ప్రతిభ కనబరిచి 8.62 సీజీపీఏ పాయింట్లతో బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. గతం లో కూడా బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం మానస ను అభి నందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

మురికి కూపంగా సింగారం పంచాయతీ

- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- విష జ్వరాల బారిన ప్రజలు
- ఐద్వా మండల అధ్యక్షురాలు దొడ్డి నిర్మల

మణుగూరు, జూలై 5(మనం న్యూస్): మేజర్ గ్రామపంచాయతీ అయినా సమితి సింగారం మురికి కూపంగా మారింది అని, డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగనీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి అని దోమలు అభివృద్ధి చెంది,డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఐద్వా మండల అధ్యక్షురాలు దొడ్డి నిర్మల అన్నారు శుక్రవారం పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ రాజీవ్ గాంధీ నగర్ సమితి సింగారం లో మండల ఐద్వ బృందం పర్యటించింది విపరీతంగా చెత్త పేరుకు పోయిందన్నారు దోమలకు నిలయంగా మారాయి అని అన్నారు సిసి రోడ్లు గృహాల కన్నా పైకి ఉండడంతో మురుగు నీరు గృహాలలో ప్రవేశిస్తున్నాయి అని అన్నారు కొన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు కిందికి ఉండడంతో రోడ్లపైనే మురుగునీరు పేరుకు పోతున్నాయి అని అన్నారు నడవడానికి కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు.

బస్ డిపో ఎదురుగా ఉన్న కో-ఆపరేటివ్ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న ఫైర్ స్టేషన్ లో చిన్న వర్షం వచ్చిన నీళ్లు చుట్టుముడతాయని అన్నారు.పక్కనే ఉన్న గ్రంథాలయం పూర్తయినప్పటికీ దానిని ఉపయోగించడం లేదు అంతర్భాగంలో నీళ్లు చేరడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందన్నారు విపరీతంగా పిచ్చి మొక్కలు ఉండడంతో విష సర్పాలు చేరుతున్నాయని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆమె అన్నారు గ్రామపంచాయతీ ముందు రోడ్డు నుంచి శ్రీ శ్రీ నగర వరకు డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా నీళ్లు ఇండ్లలోకి చేరుతున్నాయి అన్నారు చిన్న వర్షం వచ్చినా వరద ప్రభావానికి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

వీధులలో చెత్త కుప్పలుగా పెరుగుపోయింది అన్నారు వర్షాకాలం లో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తీరా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు జూలై 7న పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మహిళా నాయకులు ఆలవాల కమలమ్మ, కొడిశాల ఐలమ్మ, వెన్న, మల్ల విజయ, పద్మ, ముత్యాలు, సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.

విత్తన సేకరణ ఛాలంజ్‌లో మొదటి స్థానంలో నిలిచిన ,ఎంపీపీ ఎస్, ముత్తారపుకట్ట పాఠశాల

ఇల్లందు, జూలై 05 (మనం న్యూస్) : ఇల్లందు మండల కేంద్రం జేబీఎస్, పాఠశాలలో ఇల్లందు మండల స్థాయి విత్తన సేకరణ ఛాలెంజ్కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇందులో ఎంపీపీ ఎస్,ముత్తారపుకట్ట పాఠశాల మొదటి స్థానంలో నిలించిందని ఎంఈఓ ఉమాశంకర్ ,తెలిపారు. ఇల్లందు మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో మండలంలోని జి హెచ్ ఎస్, . జేబీఎస్, ఇల్లందు, జడ్.పి.హెచ్.ఎస్, 21 ఫిట్ ఇల్లందు, జి హెచ్ ఎస్, మెయిన్ రోడ్, జడ్పీహెచ్ఎస్, చల్ల సముద్రం, జడ్పీహెచ్ఎస్, గరల్స్ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్, కొమరారం, జడ్.పి.హెచ్.ఎస్, సుభాష్ నగర్ 7 కాంప్లెక్స్ నుండి కాంప్లెక్స్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఏడు పాఠశాలలు పోటీపడ్డాయి. ఇందులో అత్యధికంగా అటవీ మొక్కల విత్తనాలు సేకరించిన, యంపిపియస్, ముత్తారపుకట్ట పాఠశాలను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి పేరుపంపినట్లు తెలిపారు.పాఠశాల తరుపున విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా సేకరించి పాఠశాలను మొదటి స్థానంలో నిలిపారని ,జెబియస్, కాంప్లెక్సు ప్రధానో పాధ్యాయులు లలిత, ముత్తారపుకట్ట పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరెం రవి కుమార్,లనుఅభినందించారు. ఈ కార్య క్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, లాలు, కల్పన, రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతక్కపై పత్రికా ప్రకటనతో
మాకు సంబంధం లేదు
దామోదర్ లొంగుబాటుపై తప్పుడు ప్రచారం
ఇదంతా పోలీసులే చేయిస్తున్నారు
మావోయిస్టు రాష్ట్ర అదికార ప్రతినిది జగన్



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

7/5/2025

జూన్ 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర కమిటీ దామోదర్ లొంగిపోతున్నట్లు దిన పత్రికలలో, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసారు. మీడియా చేసిన ఈ ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదు. పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలో కూడా దామోదర్ ఎన్కౌంటర్లలో చనిపోయినట్లు లేదా లొంగిపోతున్నట్లు అనేక సార్లు ప్రచారం చేశారు. విప్లవ ప్రజలను గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాగంగానే ఈ దుష్ప్రచారం కొనసాగుతోంది.

ఇటీవల మా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో 26.06.2025న మంథ నీతక్క పై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు.

అదే విధంగా కేంద్ర(పీబీకే) ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. ఎన్కౌంటర్ లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నది. మావోయిస్టు పార్టీ సమస్య సామాజిక, రాజకీయ సమస్య. అణిచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించలేం అన్నదే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉంటే తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీకి ప్రజల ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచార ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్ కు పిలిపించి బెదిరింపులు గురి చేస్తున్నారని ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నాము.

జగన్
అధికార ప్రతినిధి

దామోదర్ లొంగిపోతున్నట్లు ఇటీవల దినపత్రికలలో, సోషల్ మీడియాలలో విస్తృత ప్రచారం చేశారని మీడియా చేసిన ఈ ప్రకటనలతో ఎలాంటి వాస్తవం లేదన్నారు. పోలీసులే కావాలని ఉద్దేశపూర్వకంగా ఇటువంటి దుష్ప్రచారాలను సాగిస్తున్నారని లేఖలో విమర్శించారు. గతంలో కూడా దామోదర్ ఎన్కౌంటర్లలో మృతి చెందినట్లు, లొంగిపోయినట్లు అనేక సార్లు ప్రచారం చేశారని పేర్కొన్నారు. పోలీసులే విప్లవ ప్రజలను గందరగోళపరచడానికే మానసిక యుద్ధంలో భాగంగానే ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ఎన్కౌంటర్లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. మావోయిస్టు పార్టీ సమస్య సామాజిక రాజకీయ సమస్యని, అణిచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైన పద్ధతికాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలకు తెలిసిందే అన్నారు. ఇది ఇలా ఉంటే తెలంగాణలో పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీకి ప్రజలు ఎటువంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచార ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, అసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్ కు పిలిపించి బెదిరింపులు గురి చేస్తున్నారన్నారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని జగన్ లేఖలో విజ్ఞప్తి చేశారు.

ముగిసిన అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు

ఖమ్మం, జూలై 5(మనం న్యూస్)ః ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని, యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న 'ట్యాలీ విత్ జి.యస్.టి.' శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్థికి అవసరమని తెలిపారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు అకౌంట్స్ పై ఆసక్తిని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్రా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు. జి.యస్.టి. వల్ల ఆర్థిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డ్రా జి. రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ టైనర్ టి. రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, ఎం.బి.ఏ. విభాగ అధిపతి డాక్టర్ పి. రామకృష్ణ, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

ధర్మపురి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటన

- సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిన
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.

జగిత్యాల జూలై 5(మనం ప్రతినిధి): జిల్లా లోని ధర్మపురి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటనలో భాగంగా శనివారం ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రంలోని వైద్య సేవలు, ప్రజలకు అందించే విధంగా సదుపాయాలను . రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై పేషంట్లను అడిగి తెలుసుకున్నారు అధికారుల ను మెరుగైన వైద్యం అందించాలని మెడిసిన్ స్టాక్ ఉంచుకోవాలని ఎక్స్పైర్ అయిన మందులను వాడొద్దని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సామాజిక.ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవన నిర్మాణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గదుల నిర్మాణం వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు అత్యవసర వైద్య పరికరాలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని, అవసరమైతే కొత్త పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించినారు.అనంతరం ధర్మపురి మండలం లోని ప్రభుత్వ ఉన్నంత పాఠశాలను పరిశీలించి, ప్రమాదకర శిథిలవస్తులో ఉన్నందున 6 ఆరు గదులను తక్షణమే కూల్చివేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు, ఆర్ అండ్ బి,అధికారులకు సంబంధిత జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించినారు.

శానిటేషన్.....

అనంతరం సానిటేషన్ అంశంపై అధికారులను అధికారులకు. డ్రైనేజీ, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి పరిశుభ్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నది లోతంటూ ప్రాంతాలలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండటంతో గోదావరి తీర లోతంటూ ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం ఉండాలని ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లు :-

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిర్మాణాన్ని వేగవంతం పనులు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు.

వన మహోత్సవం :-

ధర్మపురి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. మాట్లాడుతూ చెట్లు నాటడం ఎంత ముఖ్యమో మన అందరి బాధ్యత అని అన్నారు.కలెక్టర్ ధర్మపురి కేంద్రంలో స్వయం ఉపాధితో అగరత్తులు తయారు చేస్తున్న వారిని కలసి, తయారీ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రోత్సహిస్తూ మరింత పరిమాణంలో ఉత్పత్తి చేసి మార్కెట్లో నిలువబెట్టే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అవినీతి పరులకు అండగా ఉంటున్న బిజెపి

- మావోయిస్టుల సిద్ధాంతాన్ని అంతం చేయలేరు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్, జూలై 05 (మనం బ్యూరో)ః అవినీతి పరిపాలను అంతం అందిస్తామని గొప్పలు చెప్పుతూ మోడీ అవినీతికి ఆజ్యం పొస్తున్నాడనీ.అవినీతికి పాల్పడ్డ వారికి అండగా ఉంటున్నాడనీ అన్నారు . విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లకు వత్తాడు పలుకుతూ .లండన్ లో ఉన్న వారికి నోటీసులు పంపినా వారు ఇండియాకు రాకపోతే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు,మోడీకి నచ్చితే ఒక రకంగా నచ్చక పోతే మరోరకంగా వ్యవహరిస్తున్నాడన్నారు.దేశ సంపదను కొల్లగొట్టే వారికి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాడని వెంకటరెడ్డి ఆరోపించారు. శనివారం కరీంనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పుతుందని,సమాజం కోసం ,ప్రజల కోసం, సమతా రాజ్యం కోసం పోరాడుతున్న వారిని హతమార్చడం అన్యాయమని, ఛత్తీస్గఢ్,తెలంగాణ సరిహద్దులను చుట్టు ముట్టి అయితే లొంగిపోవాలి లేదా హతమారుస్తాం అనే విధంగా వ్యవహరించి వారిని హతమారుస్తూ రాజ్యాంగ ఉల్లంఘన పాల్పడుతుందని,ఒక వ్యక్తిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని,వారు శాంతి చర్చలకు సిద్ధం అన్నప్పటికీ ఎందుకు స్పందించడం లేదన్నారు.2027 నాటికి మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని అమిత్ షా పదేపదే ప్రకటిస్తున్నాడని తాత్కాలికంగా వారిని ఏరివేయవచ్చు కానీ భూ ప్రపంచం ఉన్నంత కాలం సిద్ధాంతం ఉంటుందని అన్నారు. 2007 లో అనాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో చర్చలు జరపారని వెంకటరెడ్డి గుర్తు చేశారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని ఈ పోర్టల్ వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయని ఆనాడే కేసీఆర్ తో చెప్పినానని,మ్యానువల్ రిజిస్టర్ కూడా ఉండాలని చెప్పినా వినకుండా ఉన్నారని,దాని వల్ల అధికారులు విచ్చల విడిగా తప్పులు చేసి, అక్రమాలకు పాల్పడ్డారన్నారన్నారు.అటు అధికారులకు,ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారి కోట్లాది రూపాయలు చేతులు మారాయన్నాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి రైతుల కష్టాలు తీరుస్తామని చెపుతున్నారనీ మాటల్లో కాదు చేతల్లో చూపాలన్నారు. చట్టాల్లో అనేక లొసుగులు ఉన్నాయని వాటిని ప్రక్షాళన చేయాలని,క్షేత్ర స్థాయిలో భూ సర్వే చేసి పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య,పైడిపల్లి రాజు, బ్రామండ్ల పెల్లి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లపెల్లి ఎస్టీలకు ఇళ్ళు మంజూరు చేయాలి

- తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలి
- మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నేత మహంకాళి రాజన్న విజ్ఞప్తి

జగిత్యాల జూలై 5 (మనం ప్రతినిధి)ః ఊరికి ఆమడ దూరంలో అడవిలో విసిరేసినట్టు ఉన్న ఎస్టీలకు ఇళ్ళు లేక నాన ఇబ్బందులు పడుతున్నారని వారికీ ఇళ్ళు మంజూరు చేయడమే కాకుండా ఆ తండాకు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క విచారించి అర్హులందరికి తక్షణమే ఇళ్ళు మంజూరు చేయాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను అదేశించారాని రాజన్న శనివారం తెలిపారు.జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం కండ్లపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గల నాయకపు తండాలో 62 ఎస్టీ కుటుంబాలున్నాయని వారు గుడిసెల్లో జీవనాన్ని సాగిస్తూ ఇళ్ళు లేక, రోడ్డు సౌకర్యం లేక ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చనని రాజన్న తెలిపారు.తండా వాసులు నిత్యావసర వస్తువులు, రేషన్ సరుకులు, జబ్బు పడితే మందులకోసం వేరే గ్రామానికి వెళ్లాలంటే చాలా కష్టపడుతున్నారని వాపోయారు.కిలోమీటర్ కు పైగా దూరం ఉన్నందున రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే తండాకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికీ దృష్టికి మహంకాళి రాజన్న తీసుకెళ్లారు. ఎస్టీ కుటుంబాలు ఎదురకొంటున్న సమస్యలను విన్న మంత్రి సీతక్క ఇళ్ల నిర్మాణం చేపట్టి, రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించేవిధంగా జిల్లా కలెక్టర్ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదేశించారాని రాజన్న తెలిపారు.

అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జులై 5 మనం ప్రతినిధి: ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జూనియర్ కళాశాలల్లో నమోదు పెంచాలి

- విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలి
- కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జూలై 05 (మనం బ్యూరో)ః జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలని అన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యార్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియజేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ దరఖాస్తు మార్గదర్శకాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ఓపెన్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు

ములుగు, జూలై 5 మనం ప్రతినిధిః సీజనల్‌గా వచ్చే వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాల్ రావు అన్నారు.గోవిందరావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చల్వాయి గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు వ్యాధి నిరోధక టీకా వివరాలను, ఈ-విన్ మరియు తల్లి శిశు ఆరోగ్యం పోర్టల్ లో నమోదు చేయాలని, లేనియెడల నిర్లక్ష్యం వహించె సిబ్బందిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సకాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి, ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేయాలని ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తలను కోరారు. టీకాలు ఇచ్చే పిల్లల జాబితాను ఒకరోజు ముందస్తుగానే తయారు చేసి, వారి తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే కేంద్ర సమాచారాన్ని తెలియజేసి టీకాలు ఇప్పించాలని తెలిపారు. అలాగే వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని ఇంటింటి సందర్శన కావించి లార్వానున్న కంటైనర్ల తొలగించాలని తెలిపారు. నీటి నిలువలు ఉన్న కంటైనర్ల ను వారానికి ఒకసారి శుభ్రపరచుకోవాలని, నీటి నిలువలు పై మూతలు పెట్టుకోవాలని మొదలగు విషయాలపై, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు పెట్టి ప్రజలకు తెలియజేసి డెంగ్యూ వ్యాధులను అరికట్టాలని ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ పూర్ణ సంపత్ రావు పీ యచ్ యన్ లక్ష్మి మిడ్ హెల్త్ ప్రొవైడర్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మూతపడిన మేడిపల్లి ఉపరితల గని పరిశీలించిన ఈఏం

గోదావరిఖని, జూలై 05 (మనం న్యూస్)ః మూతపడిన మేడిపల్లి ఉపరితల గనిని శనివారం సందర్శించారు సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఏం) డి సత్యనారాయణ రావు. ఈ మేరకు మేడిపల్లి ఉపరితల గనిలో 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణానికి చేపట్టవలసిన పనుల గురించి అధికారులతో చర్చించారు. ప్రాజెక్ట్ కు సంబంధించిన ఫిజికల్ రిపోర్ట్, డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంకు సంబంధించిన పలు విషయాల గురించి వ్యాప్కోస్ సంస్థతో చర్చించి మ్యాపులను పరిశీలించారు. ఇది సింగరేణిలోనే మొట్ట మొదటి సారిగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ ప్రాజెక్ట్ అని ఇందుకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రానున్న రోజులలో సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తే కాకుండా థర్మల్ విధ్యుత్, సోలార్ విధ్యుత్, విండ్ ఎనర్జితో పాటు మూతపడిన ఉపరితల గనులలో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ ల ద్వారా కుడా విద్యుత్ ఉత్పతి చేయుటకు ఈ 500 మెగావాట్స్ పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కీలకమని అన్నారు. నూతన టెక్నాలజీతో పోటి పడుతూ దేశంలోనే అత్యుత్తమ సంస్థగా ఏర్పాటు అవుతుందని అన్నారు.

ఈ పర్యటనలో ఆర్జీ-1 జిఎం డి లలిత్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, ఏరియా ఇంజనీరు పి రమేష్, కార్పోరేట్ అధికారులు మురళీధర్, విశ్వనాథ్, ప్రభాకర్, శ్రీనివాస్, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, సర్వే అధికారి లక్ష్మిరాజం, సివిల్ వసంత కుమార్, ఏరియా సేక్యురిటి అధికారి వీరారెడ్డి, మల్లిఖర్జున్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యుడైన ఆర్ఎంపిపై చర్యలు తీసుకోవాలి

రామకృష్ణాపూర్,జూలై 5 (మనం న్యూస్)ః రామకృష్ణాపూర్ పట్టణం లోని ఆర్ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంత పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆరోపించారు.పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక భగత్ సింగ్ నగర కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ వైద్యం వికటించి కాకతీయ కాలనికి చెందిన గొల్లపల్లి శ్రీనాథ్ అనే యువకుడు మరణించాడు.మృతుని కుటుంబ సభ్యులు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ఆర్ఎంపి డాక్టర్ పై కేసు నమోదు కాలేదు,కొందరు నాయకులు బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందించి డాక్టర్ ను తప్పించే ప్రయత్నం జరుగుతుందని తెలంగాణ మెడికల్ అధికారులకు ఆర్ఎంపీ డాక్టర్ తో పాటు మెడికల్ షాప్ పైన పిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీసులు,వైద్య అధికారులు స్పందించి ఆర్ఎంపి డాక్టర్ పై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్ ,మామిడి గోపి ,సీపీఐ నాయకులు పోలవేని చందర్, ఎగుడ మొండి పాల్గొన్నారు.

రెస్క్యూలో సింగరేణి మహిళా ఉద్యోగులు సత్తా చాటాలి

- సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ టీంకు సర్టిఫికేట్ ప్రదానంలో సీఎండీ ఎన్.బలరాం

మంచిర్యాల,05,జూలై, (మనం న్యూస్)ః సింగరేణిలో మహిళా రెస్క్యూ జట్టు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని, నైపుణ్యం, కృషి, అంకితభావంతో ఉత్తమ సేవలు అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం పిలుపునిచ్చారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా రెస్క్యూలో శిక్షణ పొందిన మహిళా జట్టును ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం అభినందించి, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. సింగరేణిలో మొదటి మహిళా రెస్క్యూ జట్టును ఏర్పరచడం, ప్రత్యేక శిక్షణ ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రమాదాల సమయాల్లో, సేవా కార్యక్రమాల్లో మహిళా రెస్క్యూ జట్టు తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకోవాలని , త్వరలో జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో జరిగే రెస్క్యూ పోటీలలో కూడా పాల్గొని సింగరేణికి మంచి పేరు తేవాలని తన శుభాకాంక్షలు తెలిపారు .సింగరేణి రెస్క్యూ బృందాలు ఇటీవల శ్రీశైలం ప్రమాద సమయంలోనూ, హైదరాబాద్ పాశమైలారం అగ్ని ప్రమాద దుర్ఘటనలో, తమిళనాడు లో జరిగిన ప్రమాదంలోనూ తమ విశిష్ట సేవలను అందించి అందరి ప్రశంసలు అందుకున్నార న్నారు. రాష్ట్ర, కేంద్ర విపత్తు ప్రతి స్పందన బృందాలకు సింగరేణి రెస్క్యూ స్టేషన్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి రెస్క్యూను బలోపేతం చేయడానికి అత్యాధు నిక సహాయ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా జీఎం (రెస్క్యూ) శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, సీఎండీ ఆదేశంతోనే సింగరేణిలో తొలిసారిగా మహిళా జట్టుకు 13 మంది మహిళా అధికారులను ఎంపిక చేసి14 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, అన్ని రకాల శిక్షణలలో మగవారికి ఏ మాత్రం తీసి పోకుండా మహిళా అధికారులు తమ శక్తి సామర్థ్యాలను చాటారని చెప్పారు. త్వరలోనే మరో రెస్క్యూ పోటీలకు మహిళా జట్టును కూడా తయారు చేయడం జరుగుతుందన్నారు . ఈ అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెకట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, హెచ్వోడీ (మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. మహిళా రెస్క్యూ సిబ్బందికి శిక్షణ ఇచ్చిన రెస్క్యూ శిక్షకులు తిరుపతి, కిషన్ రావు, సందీప్, సాజిద్ అలీ లకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేశారు.

త్రిబుల్ ఐటీ బాసరకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక

మరిపెడ, జూలై 05(మనం న్యూస్); మరిపెడ మండలంలోని ఎల్లంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు త్రిబుల్ ఐటీ బాసర కు ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారినీ గాదే. అనిత దేవి తెలిపారు. బి మౌనిక, బి. భానుప్రియ, ఏ. అనూష, కె. సాయి చరణ్, జె. వశీకర్ ఎంపిక కావడంపై పాఠశాల అధ్యాపక బృందం తో పాటు మండలంలోని విద్యాసంస్థలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓకే పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం ఇదే ప్రథమం. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

మొదటి త్రైమాసికంలో నూరు శాతం బొగ్గు రవాణా హర్షణీయం

- జీఎంలకు సీఎండీ ఎన్.బలరాం ఆదేశం

మంచిర్యాల, జూలై 5(మనం న్యూస్): వర్షాకాలపు జాగ్రత్తలతో ఓసీ గనుల నుంచి నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి సాగించాలని, భూగర్భ గనులలో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని సీఎండీ ఎన్.బలరాం శనివారం తెలిపారు . ఈ మేరకు అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరాం తన హర్షం ప్రకటించారు. ఏప్రిల్ నుంఛి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాకాలం లో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాల న్నారు. జూలై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎంతో సమీక్షించారు. ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటి కప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలన్నారు . బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతీ ఏరియాలో సిహెచ్ పి లలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రక్షణకు సంబంధించి ప్రతీ గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి సూర్యనారాయణ(ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు(ప్రాజెకట్స్ అండ్ ప్లానింగ్), గౌతమ్ పొట్రు(పా), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సి పి పి) ఏ.మనోహర్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

నిజామాబాద్ కమిషనరేట్‌లో భారీగా ఎస్సైల బదిలీలు...

నిజామాబాద్, జూలై 05 (మనం బ్యూరో): నిజామాబాద్ కమిషనరేట్‌లో భారీగా ఎస్సైల బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బాసర జోన్-2 పరిధిలో మొత్తం 14 మందిని ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. వీరిలో వీఆర్‌లో ఉన్న ఏడుగురికి స్టేషన్లలో పోస్టింగ్ ఇచ్చారు. బదిలీల్లో భాగంగా నిజామాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న ఏడుగురికి స్టేషన్లలో పోస్టింగ్ ఇచ్చారు. మామిడిపల్లి కల్యాణిని సిరికొండ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. సీహెచ్ సుమలతను మోపాల్ ఎస్‌హెచ్‌వోగా నియమించారు. ముత్యాల రమను ఎస్‌హెచ్‌వోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కావల్ల శైలేందర్‌ను బాల్కొండ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. జాదవ్ సుహాసినిని మెండోరా ఎస్‌హెచ్‌వోగా నియమించారు. పడాల రాజేశ్వర్‌ను ఏర్గట్ల ఎస్‌హెచ్‌వోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కలమడుగు కిరణ్ పాల్‌ను నిజామాబాద్ మూడో టౌన్ సెకండ్ ఎస్సైగా నియమించారు. సిరికొండ ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న ఎల్.రామ్‌ను నిజామాబాద్ వీఆర్‌కు అటాచ్ చేశారు. మోపాల్ ఎస్‌హెచ్‌వో సి.యాదగిరిని నిజామాబాద్ వీఆర్‌కు పంపించారు. అలాగే ఎడపల్లి ఎస్‌హెచ్‌వో వంశీ కృష్ణను నిజామాబాద్ వీఆర్‌కు పంపించారు. బాల్కొండ ఎస్‌హెచ్‌వో నరేశ్‌ను ఆదిలాబాద్ వీఆర్‌కు అటాచ్ చేశారు. మెండోరా ఎస్‌హెచ్‌వో యాసిర్ అరాఫత్‌ను నిజామాబాద్ వీఆర్‌కు పంపించారు. ఏర్గట్ల ఎస్‌హెచ్‌వో బి.రామును నిజామాబాద్ వీఆర్‌కు పంపించారు. అంతేకాకుండా మోర్తాడ్ ఎస్‌హెచ్‌వో విక్రమ్‌ను ఆదిలాబాద్ వీఆర్‌కు అటాచ్ చేశారు. కాగా కామారెడ్డి జిల్లాలోనూ పది మంది ఎస్సైలను ఇటీవల బదిలీ చేసిన విషయం తెలిసిందే.

ఎస్టీ, ఎస్సీ కేసులను సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

నిజామాబాద్, జూలై 05 (మనం బ్యూరో): ఎస్టీ, ఎస్సీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులు, సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ఎస్టీ, ఎస్సీ కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా గ్రామాల ఎస్సీ, ఎస్టీలపై వీడీసీల ఆగడాలు ఎక్కువయ్యాయని పలువురు ఛైర్మన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ప్రధానంగా ఎస్సీలను గ్రామ బహిష్కరణ చేయడం, వివక్షకు గురిచేయడం చేస్తున్నారని వాపోయారు. వీడీసీల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ నామమాత్రపు చర్యలు మాత్రమే తీసుకుంటున్నారని, దీంతో వారు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని వివరించారు. అనంతరం పలు డివిజన్ పరిధిలో పోలీసు కేసులపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్లను అశ్రద్ధ చేస్తే వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం ఏర్పడుతుంది

- ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి క్రైమ్, జూలై 05 (మనం న్యూస్): ఫోన్లను అశ్రద్ధ చేస్తే వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం ఏర్పడుతుందని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. పట్టణంలో శనివారం పోలీస్ కార్యాలయంలో మాట్లాడారు. బాధితులు పోగొట్టుకున్న సుమారు 130 ఫోన్లను రికవరీ చేశామని, త్వరలోనే బాధితులకు అప్పగిస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., నిత్యం మనం ఉపయోగించే మొబైల్ ఫోన్లపై అశ్రద్ధ మంచిది కాదన్నారు. మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మొబైల్ పోయినా, చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు వెళ్లి దరఖాస్తు ఇవ్వాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోయిన సెల్‌ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేశామన్నారు. 15 రోజుల్లో ఈ టీం 130 ఫోన్లను రికవరీ చేశారన్నారు. మొబైల్ ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబర్చిన టీం సభ్యులను ఎస్పీ అభినందించారు. రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు అందజేస్తామని, బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి సంబంధిత వివరాలు చూపించి ఫోన్లు తీసుకుని వెళ్లాలని సూచించారు.

గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన తెరవే ప్రతినిధులు

కామారెడ్డి, జూలై 05 (మనంప్రతినిధి): కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని తెరవే ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి తమ రచనల పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా తె ర వే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ జిల్లా సాహిత్యానికి సంబంధించి పుస్తకాలను భద్రపరిచేందుకు ప్రత్యేకంగా గ్రంథాలయంలో చోటును కల్పించాలని, కవుల రచనలను వివిధ గ్రంథాలయాలకు పంపించే ఏర్పాటు చేయాలని కోరగా తప్పకుండా ఏర్పాటు చేస్తానని, జిల్లా సాహిత్య అభివృద్ధికి కవుల రచనలకు ఎల్లవేళల సహకరిస్తానని చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డి సాహిత్య వాతావరణాన్ని కవులు రచయితలను గురించి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. కామారెడ్డి జిల్లా సాహిత్యం ఎంతో గొప్పదని సాహితీ వేత్తల కృషి అభినందనీయమని మరింత సాహితీ కృషిచేసి జిల్లాను సాహితీ రంగంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరవే ప్రతినిధులు తమ పుస్తకాలను చైర్మన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మంద పీతాంబర్, నాగభూషణం, కాసర్ల రామచంద్రం, పాటల రచయిత కొడి రవీందర్, తిరుపతిరావు, సింగర్ సంధ్య, బానోత్ సురేష్, లక్కీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి..

కామారెడ్డి, జూలై 05 (మనం ప్రతినిధి): భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులను ఆదేశించారు. శనివారం పెద్ద కొడప్‌గల్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో 499 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, వాటిలో 152 మందికి నోటీసులు అందజేశామని, మిగిలిన వాటిలో చాలావరకు అటవీశాఖకు చెందిన దరఖాస్తులే వచ్చాయని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. ప్రత్యక్షంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ దశరథ్, నాయబ్ తహశీల్దార్ రవికాంత్, ఆర్ఐ అంజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

బల్మూరి సత్యంను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్

జగిత్యాల జులై 5 (మనం న్యూస్): జిల్లా లోనిబీర్పూర్ మండల సీనియర్ నాయకులు జె శ్రీనివాసరావు బావ బీర్పూర్ వాస్తవ్యులు బల్మూరి సత్యం రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత జిల్లా కేంద్రంలో నీ వారి నివాసం లో శ్రీధర్ రావు, అజిత్ రావు , శ్రీనివాస్ రావు కవిత , తదితరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జాతీయం- అంతర్జాతీయం

పీఎన్‌బీ కుంభకోణం..

అమెరికాలో నీరవ్‌మోదీ సోదరుడు అరెస్ట్

వాషింగ్టన్, జూలై 5: భారతీయ బ్యాంకులను రూ.వేల కోట్ల మేర మోసం చేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ సోదరుడు నేహల్ దీపక్ మోదీ అరెస్టయ్యారు. భారత ప్రభుత్వం చేసిన అప్పగింత అభ్యర్థన నేపథ్యంలో అమెరికాలో ఈ అరెస్టు చోటుచేసుకుంది.

రుణాల విషయంలో పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసిన కేసులో నేహల్ మోదీ ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు చేసిన అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు జారీచేసింది. దాంతో గత వారం అమెరికా పోలీసులు నేహల్‌ను అదుపులోకి తీసుకున్నారు. తనపై జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసులను రద్దు చేసేలా అతడు ప్రయత్నించినప్పటికీ.. ఫలితం లేకపోయింది. దాంతో తాజాగా అతడిని అరెస్టు చేశారు. అతడికి బెల్జియం పౌరసత్వం ఉంది.

నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకులో రుణాలు తీసుకొని రూ.13,500 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. 2018లో భారత్ నుంచి ఆయన పరారీ అయ్యాడు. అప్పటి నుంచి భారత దర్యాప్తు సంస్థలు ఆయన కోసం వేట ప్రారంభించాయి. భారత్‌కు అప్పగింతకు సంబంధించి నీరవ్‌కు వ్యతిరేకంగా ఫలితం రావడంతో మార్చి 19, 2019న లండన్ అధికారులు అరెస్టు చేసి జైలులో ఉంచారు. దాదాపు ఆరేళ్లుగా అతడు జైళ్లోనే ఉంటున్నాడు. నీరవ్‌ను స్వదేశానికి తీసుకురావడం కోసం భారత ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటివరకు నీరవ్ మోదీ పదిసార్లు కోర్టులో బెయిల్ దరఖాస్తు చేశాడు. అన్ని సార్లు ఆయన భంగపాటుకు గురయ్యాడు.

ఇక నేహల్ అప్పగింతకు సంబంధించి జులై 17న విచారణ జరగనుంది. ఆ రోజున నేహల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే వీలుంది. ఇక ఈ బ్యాంకు మోసం కేసులో నీరవ్ మామ మెహుల్ ఛోక్సీ పేరు కూడా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఆర్థిక నేరగాడిని బెల్జియం పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అతడిని భారత్‌కు తీసుకురావడంపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి.

ట్రంప్ సుంకాలకు మోదీ తలొగ్గుతారు.. రాసి పెట్టుకోండి

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

ఢిల్లీ, జూలై 5: మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని వ్యాఖ్యానించారు.

అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు.

అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అప్పుడేమో 90 డిగ్రీల వంతెన

ఇప్పుడు మెలికలు తిరిగిన వంతెన

భోపాల్, జూలై 5: మధ్యప్రదేశ్‌లోని భోపాల్లో ఇటీవల 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అంతలోనే అక్కడికి దగ్గర్లోని సుభాష్‌నగర్‌లో నిర్మించిన పాములా మెలికలు తిరిగిన రైల్వే ఓవర్ బ్రిడ్జి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాని నిర్మాణంలో ఇంజినీరింగ్ వైఫల్యం కారణంగా ఎనిమిది గంటల్లో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వాహనదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. రూ.40 కోట్లతో దీనిని నిర్మించినట్లు తెలుస్తోంది. భోపాల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు ఈ వంతెన మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది.ఈ వంతెన వల్ల సుభాష్ నగర్ ప్రాంతంలో రద్దీ తగ్గినప్పటికీ దాని నిర్మాణం పలుచోట్ల మెలికలు తిరిగి ఉండడం వల్ల కొన్ని సెక్షన్లలోనే పలుమార్లు మలుపులు తీసుకోవాల్సి వస్తుందని స్థానికులు పేర్కొన్నారు. దీనివల్ల రాత్రి సమయాల్లో, అధిక వేగంతో ప్రయాణించే వాహనదారులు మలుపుల వద్ద నియంత్రణ కోల్పోయి..ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి గాలిలో పల్టీలు కొట్టిందని.. మరోసారి ఓ స్కూల్ వ్యాన్ డివైడర్‌ను ఢీకొట్టడంతో అందులోని విద్యార్థులకు గాయాలయ్యాయన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకొని.. మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశగా ఉంది

- బౌద్ధమత గురువు దలైలామా

ధర్మశాల, జూలై 5: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని..ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వ పుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో.. ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులోభాగంగా టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తూ మరో 30-40 ఏళ్లు జీవించాలని ఉందనే తన ఆకాంక్షను వ్యక్తంచేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలననే దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ..తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..?అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. కాగా.. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

ఆయన ప్రజలను చంపుతూనే ఉంటారు

- పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం

వాషింగ్టన్, జూలై 5: ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. 'ఆయన(పుతిన్)అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు' అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. 'మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు' అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు.

ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉషోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

20ఏళ్ల తర్వాత.. ఒకే వేదికపై ఠాక్రే సోదరులు

ముంబయి, జూలై 5: విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రేలు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ.. నేడు ముంబయి వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన నేత రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోడీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. దక్షిణ భారతదేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా తమ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిందీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ పూర్వీకులు మరాఠా సామ్రాజ్యాన్ని ఎన్ని ప్రాంతాలకు విస్తరించినప్పటికీ ఎప్పుడూ అక్కడి వారిపై మరాఠీని బలవంతంగా రుద్దలేదని రాజ్ పేర్కొన్నారు. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం ఇతర రాష్ట్రాలపై త్రిభాషా సూత్రాన్ని ప్రయోగించాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికీ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టులలో అన్ని ఉత్తర్వులు ఆంగ్లభాషలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని ఈ విధానాన్ని మహారాష్ట్రపై రుద్దాలని చూస్తే.. ఏం జరుగుతుందో ఇప్పటికైనా కేంద్రం తెలుసుకోవాలని హెచ్చరించారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని.. చివరికి బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని.. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే అన్నారు. అనుకోకుండానే ఆయన తమని ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని అన్నారు. ఇకపై రాష్ట్ర ఐక్యత విషయంలో తాము ఎప్పటికీ ఒక్కటిగా ఉంటామని పేర్కొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి, జూలై 5(మనం న్యూస్): బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నందున కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని దానికి అనుకూలంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు. ఈరోజు తుంగతుర్తి మండలంలోని తుంగతుర్తి మరియు వెంపటి గ్రామాల గ్రామపంచాయతీ వర్కర్లను మరియు గ్రామీణ హమాలీ సిబ్బందిని కలిసి సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కోడులను ముందుకు తెచ్చింది దీనివలన కార్మికులు 12 గంటల పనిని చేయాల్సి వస్తుందని కార్మిక వర్గానికి రావలసిన వసతులు ఆగిపోతాయని ఐక్యత లేకుండా చేసేందుకు కుట్రలు చేయడం కోసమే ఈ కోడులను తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు గత బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు సామాన్యులపై భారాల మోపి కార్పొరేటు గుత్త సంస్థలకు పెట్టుబడిదారులకు వేలకోట్ల రాయితీలు ప్రకటించిందని అన్నారు ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జులై 9న సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి ఈ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయుట కోసం అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇస్తున్నందున కార్మికులు రైతాంగం సంఘటిత అసంఘటిత రంగా కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతో ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు ఇచ్చిన చర్యలకు ప్రతిఘటనను ఉధృతం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాసు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముత్తయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు సింగల్ రావు యుగంధర్ సైదులు వెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుడికి ఘన సన్మానం

గరిడేపల్లి, జూలై 5(మనం న్యూస్): తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కోట వీరస్వామి ఎన్నికైన సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తన కలంతో గళంతో స్వరాష్ట్ర సాధన కొరకు ఉద్యమానికి మద్దతుగా నిలిచారని అన్నారు. స్వరాష్ట్ర సాధన కొరకు ఆట పాటల ద్వారా ఉద్యమానికి ప్రాణం పోసిన సామాజిక ఉద్యమ కళాకారుడు కోట వీరస్వామి అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీరస్వామి జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మల్లయ్య మాదిగ,నేరేడుచర్ల మండల అధ్యక్షులు అరుణ్ మాదిగ గరిడేపల్లి మండల అధ్యక్షులు రవి మాదిగ కుర్రి వెంకన్న, సతీష్, కోట దుర్గయ్య, పోలేపల్లి రాంబాబు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

సర్వారం సింగిల్ విండో చైర్మన్‌గా పెండెం ముత్యాలు గౌడ్



గరిడేపల్లి, జూలై 5(మనం న్యూస్): గరిడేపల్లి మండలంలోని సర్వారం సహకార సంఘం నూతన అనధికారిక పాలకవర్గం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం చైర్మన్‌గా వ్యవహరిస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కమల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సర్వారం సింగిల్ విండోకు అనధికారిక పాలకవర్గాన్ని నియమిస్తున్నట్టు జిల్లా సహకార సంఘం అధికారి పద్మ ప్రత్యేక ఆదేశాలతో కూడిన ఉత్తర్వులను అందజేశారు. దీని ఆధారంగా నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మొత్తం పాలకవర్గం 10 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిలో సంఘం చైర్మన్ గా ముత్యాల గౌడ్ ను వైస్ చైర్మన్‌తో పాటు మిగిలిన ఎనిమిది మంది సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన పెండెం ముత్యాల గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాల నిర్వహిస్తానని ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సంఘం అభివృద్ధికి రైతుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, ఆశా రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సీతారామరెడ్డి, రామాంజి గౌడ్, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, సహకార బ్యాంక్ కమిటీ సభ్యులకు,మాజీ ఎంపీటీసీలకు, సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలక వర్గంలో వైస్ చైర్మన్‌గా గుమ్మడవెల్లి కృష్ణకుమారి, సభ్యులుగా దొంతగాని ఎల్లయ్య, మీసాల యోహాన్, మూల గుండ్ల సుధాకర్ రెడ్డి, కొత్త చంద్రారెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, పెండెం కోటేశ్వరరావు, గట్టి కొప్పుల లక్ష్మారెడ్డి, బానోతు రమేష్‌లు బాధ్యతలు తీసుకున్నారు. సహకార సంఘం కార్యదర్శి గోపి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

మునుగోడు, జూలై 5(మనం న్యూస్): జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున దండోరా మోగించి జెండావిష్కరణలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు మేడి శంకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిన తరువాతనే మాదిగ జాతికి ఆత్మగౌరవం, గుర్తింపు వచ్చిందని అన్నారు. తరతరాలుగా అనైక్యతతో ఉన్న మాదిగలు ఎమ్మార్పీఎస్ పేరుతో సంఘటితమై బలమైన శక్తిగా ఎదిగారు. ముప్పై ఏళ్లుగా రాజీలేని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణను సాధించుకొని గొప్ప విజయాన్ని మాదిగలు సొంతం చేసుకున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగ జాతికి 9% రిజర్వేషన్లు లభించాయని అన్నారు. గత డెబ్బై అయిదు ఏళ్ల కాలంలో ఒకటి నుండి రెండు శాతం మాత్రమే రిజర్వేషన్లు అందితే నేడు పోరాడి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ వల్ల 9% రిజర్వేషన్లు లభించాయని అన్నారు. ఈ పోరాటం విజయవంతం కావడానికి కారణం కేవలం మంద కృష్ణ మాదిగ తిరుగులేని నాయకత్వమే ప్రధాన కారణమని అన్నారు.కనుక మంద కృష్ణ మాదిగను మాదిగ జాతికి ఎన్నటికీ మరువదు అని అన్నారు.రాబోయే రోజుల్లో మంద కృష్ణ మాదిగ గారు తీసుకొబోయే భవిష్యత్ ఉద్యమాల్లో మాదిగలంతా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా పందుల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా పందుల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, నల్లగొండ జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు బకారం శ్రీనివాస్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు విరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ గోపాల్ మాదిగ పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

అవకతవకల నిలుపుదలకు సామాజిక తనిఖీలు

అనంతగిరి, జూలై 5(మనం న్యూస్): ఉపాధి హామీ పథకంలో అవకతవకలు లోటు పాట్లు గుర్తించేందుకే ప్రతిఏడాది సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఈవో ఇన్చార్జి అడిషనల్ పీడీ శిరీష తెలిపారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 4వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు ఇంచార్జ్ ఏపీవో వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతగిరి మండలంలోని 20 గ్రామ పంచాయతీ లకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ఆడిట్‌ను నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు వాటి బిల్లుల వివరాలు తదితర అంశాలపై అధికారులు ఆరా తీశారు. సామాజిక సమావేశంలో అధికారులు చెప్పిన సమాధానాలకు టీఏలు గ్రామ కార్యదర్శిలు ఫీల్ అసిస్టెంట్‌లు జవాబు ఇచ్చారు.గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీల్లో ఏ గ్రామాల్లో ఎంత మేరకు తప్పదాలు చోటు చేసుకున్నది సామాజిక తనిఖీ బృందాలు అధికారులకు వివరించారు. రూ. 57,432 రికవరీ అదేవిధంగా పెనాల్టీ 11 వేల రూపాయలను కలిపి మొత్తం రూ. 68.432 మేర తప్పుదాలు చోటు చేసుకోగా వెంటనే వాటిని చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బందిని రికవరీ చేసుకోవాలని జిల్లాపై అధికారులు ఆదేశించారు.

రైస్ మిల్లు, ఎంపీఎల్ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- సంతకాల సేకరణలో పలు పార్టీల నేతలు

చిట్యాల, జూలై 5(మనం న్యూస్): ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి చిట్యాల పదో వార్డుతో పాటు అన్ని వార్డుల్లో ప్రతి ఇంట్లో ప్రతి వంటగదిలో ప్రతి తినే ఆహార పదార్థాలపై నల్లటి బూడిదను వెదజల్లుతూ ప్రజల ప్రాణాలను దెబ్బతీస్తూ పరోక్షంగా ప్రజలను హత్య చేస్తున్న కాలుష్యకారక, వెంకటేశ్వర ఫార్ బాయిల్, శంకరయ్య రైస్ మిల్లులపై ఎంపీఎల్ కంపెనీలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పలు పార్టీలకు చెందిన నేతలు చిట్యాల పదో వార్డులో సంతకాల సేకరణ చేపట్టిన అనంతరం, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ దండు శ్రీనుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధికార ప్రతినిధి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులడు చికిలం మెట్ల అశోక్, బీఆర్ ఎస్ నాయకులు బొబ్బిలి శివ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతూ నల్లటి బూడిదను వెదజలుతూ కాలుష్యకారక రైస్ మిల్లులపై ఎంపియల్ కంపెనీలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని మా ప్రజల ప్రాణాలు కాపాడాలని పరోక్షంగా నల్లటి బూడిద తో రోగాల బారినబడి హాస్పిటల్ పాలై ఆర్థికంగా కుమిలి పోయి నలిగిపోయి మరణిస్తూ ఉన్నారు. ఈ మరణాలు వీళ్లు చేస్తున్న హత్యలే అని అన్నారు. వీరిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర దేవి, ముప్పిడి కవిత, తంగళ్ళపల్లి అరుణ, సొల్లేటి కళావతి, మాస మౌనిక, మందడి కృష్ణవేణి, దుబ్బాక స్వప్న ,మిట్టపల్లి జ్యోతి , గుంటూజు భవాని, ముద్దగొని మంజుల, కాచం జయశ్రీ, బోయ అండాలు, శోభ, మాస స్వప్న ,మందడి పుష్పలత, భువనేశ్వరి, కునూరు హేమలత, చల్లేటి రామ, నరసింహ చారి, కునూరు వెంకన్న, సిలువేరు సత్యనారాయణ, సిలువేరు లక్ష్మి ,సిరిసినవాడ లక్ష్మి, దిగ చెట్ల భాగ్యమ్మ ,గండమల్ల తిరుమలమ్మ, సుమతి యాస, సిలువేరు నరసింహ, ఎస్కే లతీఫ్, గిరి తో పాటుగా 50 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

భువనగిరి, జూలై 5(మనం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులకు, పరిసర ప్రజలకు శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుకుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఆ తర్వాత అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, డీఆర్డీఓ అధికారి నాగిరెడ్డి, డిఎంహెచ్ కార్యదర్శి తవిటి వెంకట నారాయణ, అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్ 31 50 డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్, స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్, ప్రకాష్ రెడ్డి, ఎంపళ్ల బుచ్చి రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారావు, మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, వండర్ శ్రీనివాసరావు మరియు గౌరవ రోటరీ సభ్యులు పాల్గొన్నారు. యశోద హాస్పిటల్‌కు చెందిన పది మంది వైద్యులు, వైద్యుల బృందం తమ సిబ్బందితో కలిసి అన్ని వైద్య పరీక్షలను నిర్వహించారు. దీనిలో కలెక్టర్ కార్యాలయం చెందిన అధికారులు మరియు ఉద్యోగులు కూడా ఉన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది ముఖ్యమని శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్‌ను అధ్యక్షులు పలువుల నాగేశ్వరరావును కలెక్టర్ అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ నుంచి మరెన్నో ఆశిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ ప్రజాసేవలో సఫలీకృతం అయినందుకు వారు అభినందనలు తెలియజేశారు. రోటరీ 3150 గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఒక అగరగాని సేవా సంస్థగా రోటరీ క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు. పల్స్ పోలియో నిర్వహణలో రోటరీ క్లబ్ ప్రపంచంలోనే అగ్రహారంగా ఉందని అన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొందిన విద్యార్థులకు అభినందనలు

- జడ్పీ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీట్లు
- విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి
- మండల విద్యాధికారి కోదాడ, ఎండీ సలీం షరీఫ్

కోదాడ, జూలై 5(మనం న్యూస్): పీఎం శ్రీ జెడ్పీ బాయ్స్ హై స్కూల్, కోదాడలోని ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించిన సందర్భంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ సలీం షరీఫ్, విద్యార్థులను శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానం చేసి, అభినందించారు. జిల్లాలో ఒకే పాఠశాల నుంచి ఇద్దరికీ ట్రిపుల్ ఐటీ సీటు రావటం గర్వంగా ఉందని తెలిపారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో జిల్లా టాపర్ గా ప్రతిభ కనబరిచి, తాళ్లూరి రేఖ శ్రీ, కె నరేంద్ర విద్యార్థులు ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు సాధించడం అభినందనీయమని తెలిపారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని, పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరచడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పాఠశాల విద్యా సంబంధమైన విజయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగ చారి, ఖాజామియా, వేణు, దేవరాజ్, బ్రహ్మానందం, జానకిరామ్, బడుగుల సైదులు పాల్గొని విద్యార్థులను అభినందించినారు.

గంజాయి అమ్మకానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు

- 2.8 లక్షల విలువైన 10 కేజీల సరుకు సీజ్
- ఇద్దరు నిందితుల అరెస్ట్
- సీసీఎస్ కోదాడ రూరల్ పోలీసు సంయుక్తంగా రైడ్
- గంజాయిని రూపుమాపేందుకు కృషి: జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట, జూలై 5(మనం ప్రతినిధి): గంజాయి సరఫరా చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కే.నరసింహ హెచ్చరించారు. గంజా అక్రమ రవాణా కేసుపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పిలకల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ... కోదాడ రూరల్ పరిధిలోని దొరకుంట గ్రామ శివారులో ఇండస్ట్రియల్ ఏరియాలో ఐచర్ ట్రక్ షోరూమ్ వెనకాల గల ఖాళీ స్థలంలో పొదల వద్ద అడప రాకేష్, వనపర్తి సాయిలు శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నిందితులను పట్టుకుని వారి నుంచి 1.2.8 లక్షల విలువగల 10 కేజీల గంజాయి, 2 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మొదటి నిందితుడైన అడప రాకేష్ ఇంటర్మీడియట్ చదివే సమయంలోనే తన స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం అలవాటు చేసుకున్నాడు. ఇంటర్ అనంతరం వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువు మానివేసి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు 2023 వ సంవత్సరంలో కోదాడ రూరల్ పోలీస్ లు ఇతని వద్ద గంజాయి పట్టుబడి చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపించగా జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత కొద్ది రోజులు గంజాయి సేవించడం మానివేసినాడు. గత 10 రోజుల క్రితం గంజాయి కేసు వాయిదాకు హాజరుకావడానికి సూర్యాపేట కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ కోర్టు వాయిదా గురించి ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన ఒక వ్యక్తి పరిచయమై అతను కూడా గంజాయి కేసు వాయిదా గురించి వచ్చినాడని తెలుసుకున్న తర్వాత ఆడప రాజేష్ తనకు గంజాయి తాగటానికి, అమ్మటానికి కావాలని అతనిని అడగగా అతను జూన్-29 ఆదివారం రోజు ఒడిస్సా రాష్ట్రంలో కలిమెళ్ళలో శివ మందిర్ గుడి వద్దకు రమ్మని చెప్పినాడు. అతను చెప్పినట్లుగా జూన్ 28న రాజేష్ ఒడిస్సా రాష్ట్రంలో అతను చెప్పిన అడ్రస్ కలిమెల శివ మందిర్ గుడి వద్దకు వెళ్ళి జూన్ 29న ఉదయం అతనిని కలిసి అతని వద్ద నుండి సుమారు 11 కేజీల గంజాయి (6 ప్యాకెట్లు) ను రూ. 11000/-లకు కొనుగోలు చేసుకొని అక్కడినుండి ఎవరికి చిక్కకుండా వచ్చేందుకు లారీలలో, బస్‌లో తన మార్చుకుంటూ జూన్ 30న దొరకుంట గ్రామానికి వచ్చి గంజాయి తన ఇంట్లో పెడితే తన అమ్మ తిడుతుందని, పోలీసు వారు పట్టుకుంటారనే భయంతో గంజాయిని దొరకుంట గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియాకి వెళ్ళు దారిలో ఐచర్ ట్రాక్టర్ షోరూం వెనుక ఖాళీ స్థలంలో చెట్ల పొదల మధ్య దాచిపెట్టి లో వద్ద తరచూ గంజాయి కొనుగోలు చేసే రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ కు తేదీ. 02.07.2025 రోజు ఫోన్ చేసి గంజా తీసుకొని వచ్చిన విషయం చెప్పగా తేదీ. 04.07.2025 రోజు మధ్యాహ్నం సమయములో రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ మొదటి నిందితుడి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేయడానికి రాగా వారిద్దరూ కలిసి గంజాయి దాచిన చోటుకు వెళ్ళి ఆడప రాకేష్ అట్టి గంజాయిలోనుండి సుమారు (01) కేజీ గంజాయిని వనపర్తి సాయి కుమార్ కు ఇవ్వగా అదే సమయంలో పోలీసు వారు వారిద్దరినీ పట్టుబడి చేసి మొదటి నిందితుడైన ఆడప రాకేష్ వద్ద నుండి (05) ప్యాకెట్ల గంజాయి మొత్తం బరువు (09) కేజీల (900) గ్రాములు, ఒక సెల్ ఫోన్ మరియు రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ వద్ద నుండి (925) గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యడం జరిగింది. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ 2.80 లక్షలు వరకు ఉంటుంది. పైన తెలిపిన నేరస్తులను కోర్టు నందు హాజరు పర్చడం జరుగుతుంది అన్ని పేర్కొన్నారు. ఈ కేసులో స్పెషల్ టాస్క్‌లో బాగా పని చేసిన సీఐ. జి.రజితా రెడ్డి, సిసి ఎస్.ఇన్స్పెక్టర్ శివ కుమార్,కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, కరుణాకర్, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోమ్ గార్డ్ మంజుల, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జానీ, వలను, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ ప్రవీణ్‌లను ఎస్పీ అభినందించి రివార్డ్స్ అందజేశారు.

మెను పకడ్బందీగా అమలు పర్చాలి: జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, జూలై 5(మనం ప్రతినిధి): విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట మండలం బాలెంలలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత పరిశీలించారు. అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు, వంట సామగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- సీజనల్ వైద్యులపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఏటూర్ నాగారం, జూలై 5(మనం ప్రతినిధి): మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వైద్యులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువాల్టీ, పి.ఎన్.సి, డెంగు వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగా అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.

హాస్పిటల్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ సురేష్‌కు తెలిపారు. అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి కారిడార్లో లీకవుతున్న నీటి తిరును కూడా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏటూరు నాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

- జిల్లా కార్యవర్గం ఎంపిక
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య

వరంగల్, జూలై 5(మనం బ్యూరో): జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తున్నా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరంగల్‌లోని కెమిస్ట్రీ భవన్‌లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లాలో జక్కుల విజయ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన తృతీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండల స్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపూరావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షు డు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సాదిక్ పాషా తదితరులతో పాటు వివిధ పత్రికలు, చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ కార్యవర్గం

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజా దర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావండ్లపల్లి కిరణ్ కుమార్ (నవ తెలంగాణ) గాదం సురేష్ (మెట్రో), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామినాదం (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ బియ్యం

రాయపర్తి, జూలై 5(మనం న్యూస్): రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బరిగెల నాగరాజు తల్లి లక్ష్మి, మరియు ఈరెల్లి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి అందించే 50 కేజీల బియ్యం, వంట నూనెలను అందజేశారు.

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగుల సుధాకర్, మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం పార్టీ నాయకులు వెంకటాచారి, రాజిడి గజేందర్ రెడ్డి, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

షాపెల్లి పోస్ట్ మాస్టర్ పదవీ విరమణ

ములుగు, జూలై 5(మనం ప్రతినిధి): ఏటూరు నాగారం మండలం, షాపెల్లి గ్రామంలో 47 ఏండ్లుగా అంకిత భావంతో, ప్రజలతో మమేకమై బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా సేవలందించిన షేక్ రసూల్ బీ శనివారం పదవీ విరమణ పొందారు. ములుగు జిల్లా ఇన్స్పెక్టర్ దయానంద్ అధ్యక్షతన, పోస్ట్ మాస్టర్ రాయల గోపి ఆధ్వర్యంలో ఏటూరు నాగారం సబ్ పోస్ట్ ఆఫీసులో రసూల్ బీకి శాలువాతో ఘనంగా సత్కరించారు. రసూల్ బీ ఆమె జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అందరు అంకిత భావంతో పని చేస్తూ ప్రజలకు సేవలందించాలన్నారు. మెయిల్ ఓవర్సిల్ గౌసియా బేగం, పోస్ట్ మాన్ ముకేశ్, ర్యుటనరేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పాపారావు, సయ్యద్ వహీద్, సత్యనారాయణ, హైమద్, సాయి, విష్ణు, రాజు పాల్గొన్నారు.

ఆదివాసి బిడ్డపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

- జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్

ములుగు, జూలై 5(మనం ప్రతినిధి): ములుగు నియోజక వర్గములో ఎన్నడూ లేని విధంగా దళిత గిరిజన వాడల్లో అభివృద్ధి పనులు చేస్తున్న ఆదివాసి బిడ్డ మంత్రి సీతక్కపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ములుగు జిల్లాలో చేసి చూపిస్తున్న సీతక్క ప్రజలలో లభిస్తున్న ఆదరణను తట్టు కోలేక బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలు ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఏటూరు నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడంతో పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసిందని మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం వంటి అభివృద్ధి పనులు చేసింది సీతక్క కాదా అని ప్రశ్నించాడు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్నడు లేని అభివృద్ధిని మంత్రి సీతక్క ఒక సంవత్సర కాలంలోనే చేశారని తెలిపాడు. కొందరు దొరలు వారి రాజకీయ లబ్ధి కోసమే అమాయకపు ప్రజలని రెచ్చగొట్టి సీతక్క పై నిందలు మోపుతున్నారని అన్నాడు. సద్విమర్శలు చేస్తే ఫరవాలేదని, కానీ ఓర్వలేక నీచపు రాజకీయాల కోసం విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. సీతక్క పై చేస్తున్న అసత్యపు ఆరోపణలు చూస్తుంటే జిల్లా అభివృద్ధిని ఆపడానికి దొరలు కంకణం కట్టుకున్నట్లు అనిపిస్తుందని అన్నాడు. సీతక్క పై పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్న సమ్మక్క తల్లి వారసురాలిని అని చెప్పుకునే బీఆర్ఎస్ మహిళా నాయకురాలి పరిపాలనలో ములుగు జిల్లాలో ఎంతమందికి ఇల్లులు ఇచ్చారో చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో మంజూరు అవుతున్న ఇల్లులు ఆపాలని రొడ్డెక్కి మరి నిరాధారమైన నిందలు వేస్తూ నిరుపేద దళిత ఆదివాసి ప్రజల జీవితాలతో బీఆర్ఎస్ నాయకులు చెలగాటం ఆడుతున్నారని నరేందర్ మండిపడ్డారు. కేవలం స్థానిక ఎన్నికల కోసం మల్లి పదవి పీఠం ఎక్కాలానే ఆశతో సీతక్కపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అషోక్ గారిపై అక్కసుతో చేస్తున్న అసత్యపు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని వారే బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని నరేందర్ హెచ్చరించాడు. మీరు జిల్లా లోని దళిత, ఆదివాసి, అట్టడుగు ప్రజల అభిరివృద్ధిని అడ్డుకునే ద్రోహులుగా మిగిలిపోతున్నారని అన్నారు.

చిన్నకాళేశ్వరం కెనాల్ పనులు ఆపాలి
– మంత్రి శ్రీధర్ బాబుకు రైతుల వినతి

మహాదేవపూర్, జూలై 5(మనం న్యూస్): మహాదేవపూర్ మండలంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కెనాల్ పనులను ఆపాలని మండల కేంద్రానికి చెందిన రైతులతో పాటు బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మంథనిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును కలిసి రైతులు తమ విన్నపాన్ని తెలియజేశారు. మా భూముల్లో వాణిజ్య పంటలు సాగు చేసుకుంటున్నామని ఈ కెనాన్లతో తాము వ్యవసాయం చేసి వాణిజ్య పంటలు సాగు చేసుకోలేమని శ్రీధర్ బాబు కు వివరించారు.

ఎలాగైనా ఈ పనులను ఆపించి తమకు న్యాయం చేయాలని లేదంటే తాము తీవ్రం గా నష్టపోయి ఇబ్బందులను ఎదుర్కొంటామని ఆయనకు వివరించారు.

ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్ఓల పాత్ర కీలకం

నెక్కొండ, జూలై 5(మనం న్యూస్): స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో,మండలంలోని బి. ఎల్. ఓ.లకు ఓటర్ల జాబిత తయారీ సమీకరణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాహసిల్దార్ రాజ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా 18 ఏండ్లు నిండిన వయోజనులందరని ఓటర్లుగా నమోదు చేయటం తదితరాల దృష్ట్యా బీఎల్ఓలకు అవగాహన కల్పించేందుకు గాను నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓటర్ల జాబితా రూపకల్పనలో బీఎల్ఓలు, ప్రధాన పాత్ర వహించాలని పేర్కన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ మాస్టర్స్ సుధాకరరావు, సతీష్ కుమార్, రాజేష్, డిప్యూటీ తహసీల్దార్ రవి, ఆర్ఐ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీకి, మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసులు

నర్సంపేట రూరల్, జూలై 5(మనం న్యూస్): ఈనెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ అధికారికి, మున్సిపల్ కమిషనర్‌కు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం, బి ఆర్ టి యు రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జి. మునీశ్వర్, సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .పనిని ప్రాథమిక హక్కుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీ నారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ డిజైనర్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, అన్నం రాజు మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సారయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య అల్వాల రాజు గజ్జల మహేందర్ హమాలి పెద్దమనుషులు జనార్ధన్ మంద మల్లయ్య గాండ్ల రాములు ఎడ్ల నాగులు తదితరులు పాల్గొన్నారు.

లక్షల మంది ఆకలి తీర్చడం అభినందనీయం

- లయన్ టి.రాజేంద్ర ప్రసాద్

నల్గొండ, జూలై 5(మనం న్యూస్): వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగుల వెంట వచ్చే వారి సహాయకులకు మూడు సంవత్సరాలుగా సుమారు నాలుగు లక్షల మంది ఆకలి తీర్చడం గొప్ప విషయమని, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ కౌన్సిల్ చైర్మన్ పీఎంజేఎఫ్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రోగి సహాయకులకు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు సుమారు 400 మందికి అల్పాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ గా చెప్పట్టిన ఈ కార్యక్రమం అనతి కాలంలోనే మిగతా జిల్లాలకు, జిల్లాలోని వివిధ పట్టణాలకు విస్తరించడం సంతోషదాయకమన్నారు. సుమారు 60 లక్షల రూపాయలతో గత మూడు సంవత్సరాలుగా సుమారు నాలుగు లక్షల మంది పేదవారి ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తి కలిగించే విషయమని, అందుకు సహాయ సహకారాలు అందిస్తున్న వివిధ క్లబ్ సభ్యులకు, దాతలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పీఎంజేఎఫ్ భీమయ్య,లయన్ మోహన్ రావు,సతీష్ కుమారి, లయన్ శివ శంకర్, లయన్ గోలి అమరేందర్ రెడ్డి, కేవీ ప్రసాద్, లయన్ రామకృష్ణ కృష్ణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ గట్టుపల్లి అశోక్ రెడ్డి, వివిధ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, జిల్లా అధికారిక వాట్సాప్ చానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి

- వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు, జూలై 5(మనం ప్రతినిధి): రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్‌ను సబ్స్క్రైబ్ చేసుకొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు. కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

తొర్రూరు డిపో అభివృద్ధికి డ్రైవర్లు సహకరించాలి

- తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి

తొర్రూరు, జూలై 5(మనం న్యూస్): తొర్రూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి డ్రైవర్ వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించి అత్యధిక కెఎంపియల్ తీసుకొచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి కోరారు. శనివారం తొర్రూరు డిపోలో అత్యధిక కెఎంపిఎల్ తెచ్చిన డ్రైవర్లకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్ డి.రాంచంద్ అత్యధిక కెఎంపిఎల్ తెచ్చి మొదటి స్థానం, డ్రైవర్ వి.నర్సయ్య రెండో స్థానంలో నిలిచారని తెలిపారు.

డిపో అభివృద్ధికి ప్రతి డ్రైవర్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎంసి గోపాల్ రెడ్డి,డిపో ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు.

ఆ రూ.15,000 కోట్ల ఆస్తి నీకు రాదు

అది ఎనిమీ ప్రాపర్టీయే అన్న హైకోర్టు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఆయన కుటుంబానికి చెందిన రూ.15,000 కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటుంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తికర్ అలీఖాన్(సైఫ్ తాత)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటుంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది.

అనుష్క సినిమా మళ్ళీ వాయిదా!

మన టాలీవుడ్ స్టార్ హీరోయిన్ స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న అవైటెడ్ చిత్రమే ''ఘాటీ''. విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా కోసం అభిమానులు ఎప్పుడు నుంచో ఎదురు చూస్తున్నారు. అయితే ఇది వరకే పలు డేట్స్ ని ఫిక్స్ చేసుకున్న ఈ సినిమా ఈ జూలై 11న విడుదల కావాల్సి ఉంది. కానీ ఇక్కడ కూడా అనుమానమే అంటూ పలు రూమర్స్ రీసెంట్ గానే వచ్చాయి. ఇక అనుకున్నట్టే ఇప్పుడు జరిగింది.

సినిమా మళ్ళీ వాయిదా వేస్తున్నట్టుగా మేకర్స్ అధికారిక క్లారిటీ అందించారు. ఒక అధికారిక ప్రెస్ నోట్ తో ఘాటీ సినిమా తమకి ఒక ఎమోషన్ అని ఈ సినిమా నుంచి ప్రతీ చిన్న విషయం అంతా చిరకాలం గుర్తుండేలానే డిజైన్ చేస్తున్నామని అలాగే కొత్త డేట్ ని త్వరలోనే అనౌన్స్ చేస్తామని కన్ఫర్మ్ చేశారు. అయితే సినిమా వి ఎఫ్ ఎక్స్ పనులు ఇంకా పూర్తి కాకపోవడం వల్లే ఈ వాయిదా అన్నట్టు తెలుస్తుంది. మరి కొత్త ఎప్పుడు అనేది వేచి చూడాలి. ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

మరో ఆఫర్ పట్టేసిన పూజా హెగ్డే!

టాలీవుడ్ లో కొన్నాళ్ల కితం వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ తో అదరగొట్టిన స్టార్ హీరోయిన్స్ లో పూజా హెగ్డే కూడా ఒకరు. మరి పూజా హెగ్డే హీరోయిన్ గా మళ్ళీ కొంత కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్ పై బిజీగా మారింది. అయితే ఎక్కువగా తమిళ్ లోనే సినిమాలు చేస్తున్న పూజా హెగ్డే లేటెస్ట్ గానే 'రెట్రో' సినిమాలో సూర్య సరసన కనిపించింది. ఇక ఇవి కాకుండా తమిళ్ లోనే కూలీ, ఇంకా జన నాయగన్ లాంటి భారీ సినిమాల్లో కూడా ఆమె నటించిన సంగతి తెలిసిందే. మరి ఈ ప్రాజెక్ట్ లు కాకుండా మరో సాలిడ్ ప్రాజెక్ట్ ని ఆమె పట్టేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దీని ప్రకారం పూజా హెగ్డే నెక్ట్స్ హీరో ధనుష్ సరసన కనిపించనున్నట్టుగా తెలుస్తుంది. ధనుష్ లేటెస్ట్ గా కుబేర తో హిట్ కొట్టాడు అలాగే తన హిందీ సినిమా ఒకటి పూర్తి చేసుకున్నాడు. మరి ఫైనల్ గా తన నెక్ట్స్ సినిమా కోసం కూడా సిద్ధం అవుతుండగా అందులో పూజా నటించనున్నట్టు ఇపుడు తెలుస్తుంది. ఇక దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

వైరల్ వయ్యారి

''ఇన్‌స్టాగ్రామ్‌లో నా ఫాలోయింగు.. చూశావంటే మైండ్ బ్లోయింగు.. ఫాలోవర్స్ అందరికీ నేనే డార్లింగు.. నేనేమి చేసినా పుల్లు ట్రెండింగు'' అంటూ కిరీటి రెడ్డితో కలిసి హుషారుగా చిందేస్తోంది శ్రీలీల. ఇప్పుడీ ఇద్దరూ జంటగా నటించిన చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాని రజనీ కొర్రపాటి నిర్మించారు. జెనీలియా కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ఈ నెల 18న తెలుగు, కన్నడ, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర రెండో గీతాన్ని బయటకు వదిలారు. ''వైరల్ వయ్యారినీ.. నే వయసొచ్చిన అణుబాంబుని'' అంటూ హుషారుగా సాగిన ఈ మాస్ పాటకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతమందించడమే కాక హరిప్రియతో కలిసి స్వయంగా ఆలపించారు. కల్యాణ్ చక్రవర్తి సాహిత్యమందించారు. రేవంత్ గొల్లమండల నత్యలీతులు అందించారు. ఈ పాటలో కిరీటి, శ్రీలీల కెమిస్ట్రీ.. వాళ్లిద్దరూ వేసిన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ప్రేమ, యాక్షన్, స్నేహం అంశాలతో ముడిపడిన ఈ యూత్ ఎంటర్‌టైనర్‌కు కె.కె.సెంథిల్ కుమార్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు.

నిధి అన్వేషణ మళ్లీ మొదలు

కథానాయకుడు నాగచైతన్య.. దర్శకుడు కార్తీక్ దండు కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. బాపినీడు సమర్పిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రెండో షెడ్యూల్‌ను ప్రారంభించుకున్నట్లు చిత్ర బందం శుక్రవారం ప్రకటించింది. హైదరాబాద్‌లో మొదలైన ఈ షెడ్యూల్ మూడు వేర్వేరు ప్రాంతాల్లో చిత్రీకరణ చేసుకోనుందని తెలిసింది. ఈ షెడ్యూల్‌లో భాగంగా చైతన్యపై కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఇది నిధి అన్వేషణతో ముడిపడి ఉన్న ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. చైతూ ఇందులో అర్జున్ అనే ట్రెజర్ హంటర్‌గా సాహసాలు చేయనున్నారు. ఈ చిత్రానికి శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

చకచకా 'స్పిరిట్' సన్నాహాలు

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్'ను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లుగానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు.

SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad
(Sponsored by Surabhi Educational Society)
(Regd: 3819, Estd:1990)

IMMEDIATE REQUIREMENT FOR
Professors/Associate Professors/Assistant Professors in any Specialization in Pharmacy
Qualification, Experience and Scale: As per PCI norms
and Mathematics & Computers Lecturer.
All interested candidates can report to the college on or before 10/07/2025 with your original certificates.
Candidates may also email resume to sdrpharmacy5h@gmail.com

Contact Nos: 8179054347, 9246918821, www.sdrcpedu.org

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.